హైదరాబాదు ఎడిషన్ HYDERABAD EDITION

ఉదయం • హైదరాబాదు • మంగళవారం • 18-5-1976

THE ANDHRA PATRIKA Regd. H/HD-231

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 63 సంచిక : 45 పుటలు : 4 వెల : 25 పైసలు





ఫరక్కా యాత్ర: తాజా పరిస్థితిపై భారత ప్రభుత్వం మదింపు

న్యూఢిల్లీ, మే 18 : మవులానాభాషానీ నాయకత్వంలో జరిగిన ఫరక్కా యాత్ర దృష్ట్యా ఉత్పన్నమవుతున్న పరిస్థితిని భారత ప్రభుత్వం జాగ్రత్తగా గమనిస్తున్నది.

సరిహద్దు భద్రతా బలాలు కాపలా కాస్తున్న సరిహద్దునుంచి తాజా వివేదికల కోసం ప్రభుత్వం నిరీక్షిస్తున్నదని అధికార వర్గాల వారు తెలియజేశారు.

మవులానా భాషానీ సంకల్పించిన యాత్ర గురించి భారతదేశం క్రిందటి వారం ఆందోళన వ్యక్తపరచినప్పటి నుంచి ఢాకా, ఢిల్లీల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు ఏవీలేవని ఈ వర్గాల వారు తెలియ జేశారు. తానుడాకాలో ఎవరినైనా కలుసుకున్నదీ లేనిదీ అక్కడి భారత హైకమిషనర్ గూడా ఎట్టి నివేదిక పంపి వుండలేదు.

బాంగ్లాప్రజల దృష్టిని మళ్లించే ఎత్తుగడ మాత్రమే

గంగా జలాల సంపిణీ విషయంలో భారత నైఋతిపై బంగ్లాదేశ్ జరిపిన నిరసన యాత్ర గురించిసింగపూర్ పత్రిక, 'ది స్ట్రెయిట్స్ టైమ్స్' సంపాదకీయం వ్రాస్తూ దేశంలో మరింత తీవ్రమైన సమస్యనుంచి ప్రజల దృష్టిని మళ్లించ టానికి సాగించిన ప్రదర్శన మాత్రమేనని వ్యాఖ్యానించింది.

భాషానీయాత్ర సందర్భంలో బాంగ్లాదేశ్ వైపునుంచి పశ్చిమ బెంగాల్‌లో అక్రమంగా ఎవరూ ప్రవేశించడానికి ఆధారం ఏదీ లేదని కలకత్తాలో అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

అహింస సంఘటనలు లేవు

ఆందోళనకరమైన సంఘటన లేవీ జరిగినట్లు గూడా వార్తలు రాలేదన్నారు.

ఫరక్కాయాత్ర సమాప్తి

ఫరక్కా యాత్ర, మాల్డా వద్ద గల భారత సరిహద్దునుంచి సుమారు అయిదు కిలోమీటర్ల దూరంలో వున్న శిబ్‌గంజి వద్ద నిన్న మధ్యాహ్నం ఆపివేశారు. ఈ యాత్ర ముగిసినట్లు మవులానా భాషానీ, శివగంజి పైదానం వద్ద జరిగిన బహిరంగ సభలో ప్రకటించారని రేడియో బాంగ్లాదేశ్ ప్రసారాన్ని బట్టి తెలియ వచ్చింది.

ఈ యాత్రలో పాల్గొన్న వారు మవులానా భాషానీ నాయకత్వంలో గత రాత్రి చాపాయ్ నవాబ్ గంజి వద్ద రాత్రి మకాము చేసిన తర్వాత నిన్న మధ్యాహ్నం శిబ్ గంజి చేరుకున్నారు.

సమావేశం ముగియగానే వీరంతా రాజషాహి మరలిపోవటం ఆరంభించారని యూ రేడియో తెలిపింది.

మవులానా భాషానీ అనుమాయులు ఫరక్కా యాత్రద్వారా ఎదురైన సవాలును వ్యవహరించ భారతదేశం ప్రదర్శించిన గొప్ప నిగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్, భారత బాంగ్లా మైత్రి సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. సిద్దికీ ప్రశంసించారు.



సుడాన్ వ్యవసాయ పరిశోధన సహజ వనరుల శాఖమంత్రి శ్రీ టి. హుసేన్ ఇడ్రిస్ రిపైయా 16 న హైదరాబాదు వచ్చినప్పుడు రాష్ట్ర వ్యవసాయ, రవాణాశాఖమంత్రి శ్రీ జె. చొక్కారావు విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

జిల్లా కేంద్రాలకు ఆటోమాటిక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 17 : రెండవ పంచవర్ష ప్రణాళిక ఆధారంగా రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లా ప్రధాన కేంద్రాలకు ఆటోమాటిక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు ఏర్పడతాయి.

ఆంధ్ర సర్కిల్ టెలి కమ్యూనికేషన్స్ జనరల్ మానేజర్ శ్రీ వి. కామేశ్వరరావు నేటి సాయంత్రం ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ ప్రణాళికాంతానికి అన్ని జిల్లా ప్రధాన కేంద్రాల నుండి, రాష్ట్ర రాజధానికి ఎస్. టి. డి నోడల్ సర్వీస్ సౌకర్యం ఏర్పడగలదని అన్నారు.

నేడు ప్రపంచ టెలి కమ్యూనికేషన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, కొత్త పాలెం, దర్శి (ప్రకాశం జిల్లా) అమిదాల (అనంతపురం జిల్లా) పెరు మంచాల (కర్నూలు జిల్లా) దిగువ మానేరు డాము కాంని, కొత్తపల్లి (కరీంనగర్ జిల్లా) రామన్నపేట, (నల్గొండ జిల్లా) చిట్టేల్ (కడప జిల్లా) లలో చిన్న ఆటో మాటిక్ ఎక్స్ఛేంజీలు ప్రారంభింప బడినవని ఆయన తెల్పారు.

తాడిపత్రి, పర్చూరు, పెనుకొండ, గుండు గొలను, పెనుగొండలలోని ప్రస్తుత టెలిఫోన్ ఎక్స్ఛేంజీ స్థానములను 525 లైనులకు విస్తరింప చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

యువాళ రాష్ట్రంలో అదనంగా 80 మందికి టెలిఫోన్ కనెక్షన్లు ఇస్తాయి. యివాల్టినుండి, ఒంగోలు, సికింద్రాబాద్, నెల్లూరు, సికిందరాబాద్,కడప—మద్రాస్‌ల మధ్య నోడల్ సర్వీసు ప్రారంభింపబడింది.

పమిడిపాడు (ప్రకాశం జిల్లా), అల్లవరం (తూ. గో. జి.)లలో పి. సి. ఓ. లు ఏర్పాటు చేశారు. పలమనేరు, సాలూరులలో ట్రంక్ ఎక్స్ఛేంజీలు యివాల్టినుండి ప్రారంభ మవుతున్నాయి. రాష్ట్రంలో ఇంతవరకు 63 నోడల్ సర్వీసులు పని చేస్తున్నట్లు శ్రీ కామేశ్వరరావు తెలియ జేశారు.

దేశంలో ఏ రాష్ట్రంలోను లేనన్ని టెలిఫోన్ ఎక్స్ఛేంజి కార్యాలయాలు ఆంధ్ర ప్రదేశ్‌లో వున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రతి 605 మందిలో ఒకరు టెలిఫోన్ కలిగి వున్నారని ఆయన చెప్పారు.

బందిపోట్లను ఎదిరించిన స్త్రీ: యు.పి.లో ఆర్గురి మృతి

బండా, మే 18 : ఇక్కడకు 120 కి.మీ. దూరంలో వున్న సిక్రి—కా— పర్వా అనే గ్రామంపై తుపాకులతో వచ్చి దాడి చేసిన బందిపోట్లు ముగ్గురు గ్రామస్థుల ధైర్యముగా ఆటోతోనే ఎదుర్కొని వారిలో ఇద్దరిని హతమార్చారు. మిగతా జరిపిన కాల్పులకు ఒక స్త్రీ సహా నలుగురు బలియై పోయారు. ఈ పోరాటంలో ఆ యువతి అత్యంత సాహసాన్ని ప్రదర్శించినట్లు తెలియ వచ్చింది.

మృతుల కుటుంబీకులకు పించన్ ఇవ్వనని, మున్ముందు ఇట్టి దాడులను త్రిప్పి కొట్టేందుకుగాను తుపాకి లైసెన్సు లివ్వాలని తాము ప్రభుత్వానికి సిఫార్సు చేసినట్లు ఎస్. పి. శ్రీ ఎం. కె. రాజా విలేకరులకు చెప్పారు.

లండన్, మే 17 : నైజీరియాలో తిరుగుబాటు జరిపిన ఒక కర్నల్‌ను, మరో ఆరుగురిని మొన్న కాల్చివేశారని లాగోస్ రేడియో వెల్లడించింది.

ఉష్ణోగ్రత

హైదరాబాద్, మే 18: నిన్నటి వాతావరణం వివరాలు :

హైదరాబాద్:—

గరిష్ఠ	40 సెం.	104 ఫా.
కనిష్ఠ	27 సెం.	80.6 ఫా.
తేమ	16 శాతము	

విజయవాడ:—

గరిష్ఠ	39 సెం.	102 ఫా.
కనిష్ఠ	22 సెం.	71.6 ఫా.

మదరాసు:—

గరిష్ఠ	39 సెం.	102.2 ఫా.
కనిష్ఠ	27 సెం.	80.6 ఫా.

బాల్‌పాయింట్ పెన్

న్యూఢిల్లీ, మే 17 : బాల్ పాయింట్ పెన్‌ల వాడకం పెరగటం వల్లా, బాల్ పెన్‌ల క్వాలిటీ పెరిగినందు వల్ల బాంక్ చెక్కులు, ప్రభుత్వ బిల్లుల మీద సంతకాలు ఈ పెన్‌లతో చేయటానికి ప్రభుత్వం ఆమోదించింది.

లారీ దగ్ధం

హైదరాబాదు, మే 18 : మహబూబ్ నగరు జిల్లా కొడంగల్ తాలూకా రావల్‌పల్లి గ్రామం నుంచి సోలాపూరు వెడుతున్న ఒక లారీలో ప్రతి బేళ్లు ప్రమాదవశాత్తు విద్యుచ్ఛక్తి తీగెలకు తగులు కొనగా వెంటనే మంటలు లేచాయి. ప్రతి బేళ్ళు, లారీ బాలిపోయాయి. ఆస్తినష్టం సుమారు రు. 152 వేలు. ఈ సంఘటన 12 తేదీ ఉదయం జరిగింది.

ఖరీఫ్ తరుణంలో అధికోత్పత్తికి కొత్త వ్యూహం

న్యూఢిల్లీ, మే 18 : రానున్న ఖరీఫ్ సీజన్‌లో వరి ఉత్పత్తి బాగా పెంచడానికి—ప్రధానంగా ఇప్పుడున్న రకాల నుంచి—కొత్తవ్యూహం నిన్న ప్రకటించ బడింది.

ప్రణాళికలో చర్చల అనంతరం కేంద్ర ప్రభుత్వం దీనిని సిద్ధ పరచింది. దేశంలో పరిపంట కార్య క్రమం క్షుణ్ణంగా పునః మదింపు చేసి దానిని ప్రతి పదికగా చేస్తుకుని ఈ వ్యూహం రూపొందిందారు. కమానిటీ సర్వరీల కార్యక్రమం కూడా దీనికి ప్రతి పదికగా వున్నది. ఈ సర్వరీల కార్యక్రమం ప్రచారం లేక మంటలా ఇదివరకే ప్రారంభించ బడిందని వ్యవసాయ శాఖ ప్రతినిధి ఒకరు తెల్పారు.

సులభమయిన లెక్కలజీలను గురించి ఈ వ్యూహం నొక్కి చెపుతుంది. దాదాపు 5 లక్షల అదనపు ఎకరాల భూమిని ఎక్కువ దిగుబడినిచ్చే పంటల క్రిందకు తెస్తుంది. ఎక్కువ పంటలను పండించే పథకం క్రిందకు పరిపంట ప్రాంతాలను వరి కొన్నిటిని తీసుకు వస్తుంది.

1975—76లో తొమ్మిది నెలుకున్న 480 లక్షల టన్నులు బదులు 5 కోట్ల టన్నులు బియ్యం ఉత్పత్తి అవడానికి ఈ వ్యూహం దోహదం చేస్తుందని అధికారుల మదింపుగా వున్నది. 1974—75లో బియ్యం ఉత్పత్తి సుమారు 4 కోట్ల టన్నులు.

ఈ క్రొత్త వ్యూహానికి అసలు కీలకం సాగు పద్ధతులను మార్చి మైక్రో—స్థాయి అవసరాలకు సర్దుబాటు చేయడంలోనే వున్నది.

వరి ప్రధాన పంట కానటువంటి, పంజాబ్, హర్యానా, పశ్చిమ యు. పి. లలో వరి ఉత్పత్తి పెరగడం ఒక విశేషం. ఒరిస్సా, మహారాష్ట్ర, అస్సాం, బీహార్, బెంగాల్‌లలో ఉత్పత్తి సంతృప్తి కరంగా లేదు. ఇవి ఎక్కువగా వరి పండించే రాష్ట్రాలు.

ఈ రాష్ట్రాలలో వరి ఉత్పత్తి అభివృద్ధి సంతృప్తికరంగా వుండడానికి గాను కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ జగజీవన రాం ఈ క్రొత్త వ్యూహాన్ని వారికి సిఫార్సుచేశారు. ముఖ్యమంత్రులకు లేఖలు కూడా వ్రాశారు.

మహబూబ్ నగర్, మే 17 : నిరుద్యోగ పట్టభద్రుడు శ్రీ గిరిధర్ రావుకు వ్యాపారం చేసుకొనుటకుగాను స్టేట్‌బాంకు ఆఫ్ హైదరాబాదు వ్యయం ఉపాధి పథకం క్రింద రు. 10 వేలు రుణం అప్పుగా ఇచ్చింది. ప్రజలందరు తెలుసుకోవచ్చు.

వరకట్న నిషేధ చట్టం సవరించే ఆలోచన

న్యూఢిల్లీ, మే 17 : వరకట్ననిషేధ చట్టం, 1961. ఎలాపనిచేస్తున్నదీ ఇంతవరకు సంపాదించిన అనుభవం దృష్ట్యా ఆ చట్టాన్ని సవరించే సమస్యను గురించి ప్రభుత్వం పరిశీలన జరుపుతున్నదని నేడు రాజ్యసభలో న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే తెల్పారు.

రాజధానిలో చలనచిత్ర ప్రదర్శనలు

హైదరాబాదు, మే 18:

సమాచార, పౌరసంబంధ శాఖలోని రాష్ట్ర సమాచార కేంద్రం తమ గృహకల్ప ఆవరణలో అన్ని బుధవారాలలో సాయంత్రం 7.00 నుండి 8.00 గంటల వరకు చలన చిత్ర ప్రదర్శనలను ఏర్పాటు చేస్తుంది.

మే 19న "జశాన్ ప్రగడ", "కృష్ణ తీరం" "జీవితం" చిత్రాలను ప్రదర్శిస్తారు. ప్రజలందరు తెలుసుకోవచ్చు.

దోమల నిర్మూలనకు నీటి పురుగుల పెంపకం

న్యూఢిల్లీ, మే 18: మలేరియా నిర్మూలనకు దోమల నిర్మూలనకు నీటి పురుగుల పెంపకం ఆధారపడి వుంటుంది. ఈ పురుగు నీళ్లలో బతుకుతుంది. దీనికి దోమల పిల్లలంటే మహా మోజు. దోమగుడ్లంటే కూడా చాలా ఇష్టం, ఇది పిల్లదోమల్ని పట్టుకుని నిలువునా రక్తం పీల్చేసి చంపేస్తుంది. ఈ పురుగు 35 రోజులు బతుకుతుంది.

పాండిచ్చేరిలోని క్రిమి పరిశోధనా కేంద్రంలో శాస్త్రజ్ఞులు ఈ పురుగు కథ కమామిషు గురించి పరిశోధన సాగిస్తున్నారు.

మలేరియా దోమల సంతతిని పంపే ఒక రకం నాచుపదార్థాన్ని కూడా శాస్త్రజ్ఞులు గుర్తించారు. ఈ నాచు ధాన్యం పండే పిలాల్లో పెరుగుతుంది. దోమలపై సమరానికి ఈ నాచును కూడా ఆయుధంగా ఉపయోగించాలని శాస్త్రజ్ఞులు ఆలోచిస్తున్నారు. ఈ నాచును పెద్ద ఎత్తున పెంచడానికి సన్నాహాలుచేస్తున్నారు.

ఇదిగాకుండా దోమల సంతతిని ఎక్కువగా స్వాహాచేసే నాలుగు రకాల చేపలను కూడా శాస్త్రజ్ఞులు కనిపెట్టారు.

ఇన్ని దోమల్ని చంపడానికి చేస్తున్న సన్నాహాలు. ఇవి కాకుండా ప్రజలకు మలేరియావ్యాధి నుంచి రక్షణ, కల్పించేందుకు వ్యాధి నిరోధక శక్తినిచ్చే ఒక వాక్సిన్ ను కనిపెట్టాలని కూడా శాస్త్రజ్ఞులు కృషి చేస్తున్నారు. ఇందుకు భారత వైద్య పరిశోధనా మండలి అనేక పరిశోధనా పథకాలను రూపొందించింది. న్యూఢిల్లీలోని అంటువ్యాధులకు సంబంధించిన జాతీయ సంస్థ శాస్త్రజ్ఞులు ఈ రకం మందులు రెండింటిని తయారు చేశారు. ఈ మందుల పిల్ల ఎలుకలకు మలేరియానుంచి 90 శాతం వరకూ రక్షణ కల్పించడం సాధ్యపడినది.

ఒకరకం మలేరియా క్రిములవల్ల రోగానికి గురైన ఎలుకల బాలేయం, ప్లీహం, ప్లాస్మాల నుంచి ఈ మందు లను తయారు చేశారు. వాక్సిన్‌ను తయారు చేయడానికిగానూ, కాలేయం నుంచి చేసిన మందు బాగా పనికి వచ్చేట్లు కనిపిస్తోందని భారత వైద్య పరిశోధనా మండలి పేర్కొన్నది.

చండీగఢ్‌లోని సి. జి. వైద్య విద్య, పరిశోధనా సంస్థ ఈ సందర్భంగా ప్రయోగాన్ని చేశారు. అణుకిరణాలు ప్రసరింప జేయబడిన మలేరియా క్రిములను ఎలుక శరీరంలోకి పంపించారు. దీనివల్ల ఎలుకకు కొంతవరకూ ఈ వ్యాధిని ఎదుర్కొనే శక్తి కలిగింది.

బంజర్ల పంపిణీ ఫలితాలపై సర్వే

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 18: పేదలకు ప్రభుత్వం పంపిణీ చేసిన భూములవల్ల వారు పొందుతున్న ప్రయోజనాలు, వాటి ఫలితాలు గురించి, సర్వే జరిగాలని, ఆర్థిక సమాచార శాఖలమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నేటి ఉదయం ఇక్కడ సూచించారు.

ప్రతి శాసన సభ్యుడు ఒక గ్రామానికి వెళ్లి ప్రభుత్వ భూమి కేటాయింపబడిన వారికి అది స్వాధీనం అయిందా, వారికి కల్పించబడిన వసతులు ఏమిటి? ఫలితాలు ఏమిటి? అనే విషయం పరిశీలించాలని శ్రీ రంగారెడ్డి పేర్కొన్నారు.

జ్యోతి వారపత్రిక హైదరాబాద్‌నుండి కూడా ప్రమరింపబడుతున్న సందర్భంగా, నేటి ఉదయం ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో శ్రీ రంగారెడ్డి తొలి సంచికను ఆవిష్కరించారు.

సమావేశానికి మార్కెటింగ్ శాఖమంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ అధ్యక్షత వహించారు.

ఆర్థికమంత్రి శ్రీ రంగారెడ్డి తమ ప్రసంగం కొనసాగిస్తూ, రాష్ట్రంలో ఇంతవరకు 22 లక్షల ఎకరాలు బంజరు భూమి పేదలకు పంపిణీ జరిగిందని అన్నారు. 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలులో రాష్ట్రం దేశంలో ఏ ఇతర రాష్ట్రానికి తీసిపోని విధంగా కృషి చేస్తున్నదని, కార్యక్రమాల అమలులోని లోపాలను కనిపెట్టి సవరించుకోనట్లయితే, అసలుకే ముప్పు వాటిల్లగలదని శ్రీ రంగారెడ్డి హెచ్చరించారు.

మంత్రి శ్రీ మహేంద్రనాథ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత వార్తల ప్రచురణకు పత్రికలు అధిక ప్రాధాన్యం యివ్వాలని కోరారు.

శ్రీయుతులు ఎం. ఆర్. శామారావు, కాట్రగడ్డ రాజగోపాలరావు, గోకా రామస్వామి ప్రసంగించారు. తొలుత పత్రిక ఎడిటర్ శ్రీ ఆర్. ఎస్. మూర్తి స్వాగతం చెప్పారు.

హైదరాబాద్‌లో సూడాన్ మంత్రి

హైదరాబాద్, మే 17: సూడాన్ వ్యవసాయ పరిశోధన, సహజ వనరుల శాఖ మంత్రి డా. హుస్సేన్ ఇద్రిస్ రపియా రెండు రోజుల పర్యటనపై నిన్న ఇక్కడికి వచ్చినప్పుడు వ్యవసాయ మంత్రి శ్రీ జె. చొక్కారావు విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

శ్రీ రఫియా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. అక్కడి అధికారులతో వ్యవసాయ పరిశోధనను గురించి చర్చలు జరిపారు.

ఆ తరువాత సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్, మక్కా మసీదులను సందర్శించారు.

శ్రీ రఫియా గౌరవార్థం శ్రీ చొక్కారావు గవర్నర్ విందు చేశారు.

కొత్త రాయితీలు, ప్రోత్సాహాలు కల్పించడానికి ఆర్థికమంత్రి తిరస్కృతి

గ్రామీణులు వాడే సరుకులకు "ధరల సంఘాలు"

న్యూఢిల్లీ, మే 18: వర్తమాన సంవత్సరం బడ్జెట్‌లో భవిష్యత్తువాటికి మించి కొత్తగా రాయితీలు, ప్రోత్సాహాలు కల్పించడం సాధ్యం కాదని ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రమణ్యం నేడు లోక్‌సభకు తెలియ చేశారు. ప్రజాపంపిణీ రంగంపై జాతికి గల విశ్వాసాన్ని కార్యరూపేణా బుజువుచేయాల్సిన బాధ్యత దానిపై కలదని ఫైనాన్స్ బిల్లు మీద జరిగిన చర్చకు సమాధానమిస్తూ అన్నారు.

బిల్లును లోక్‌సభ ఆమోదించింది. దీనికి అనుకూలంగా 99 మంది ఓటువేయగా 14 మంది వ్యతిరేకంగా వోటుచేశారు.

పన్నులలో మరిన్ని రాయితీలు కల్పించాలన్న సభ్యుల కోర్కెను శ్రీ సుబ్రమణ్యం తిరస్కరించారు. పెట్టుబడులు పెట్టడంలో కొన్ని పరిశ్రమలకు కల్పించిన సదుపాయాలను అన్ని పరిశ్రమలకు ఇవ్వాలన్న వాదాన్ని మంత్రి తిరస్కరించారు. 1976—77 వార్షిక ప్రణాళికా పెట్టుబడులను సమకూర్చేందుకు ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచేందుకు మనం కృషి చేస్తున్న తరుణంలో ప్రభుత్వాదాయాన్ని ఎంతవరకు త్యాగం చేయగలనో జాగ్రత్తగా బేరీజు వేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు.

ఫైనాన్స్ బిల్లు ప్రతిపాదిస్తూ ప్రకటించిన రాయితీ ఆంతర్యాన్ని శ్రీ సుబ్రమణ్యం వివరించారు. వెనుకబడిన ప్రాంతాలకు సహాయంగా ఆర్థిక ప్రోత్సాహాలు కల్పించాలనే విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించగలనని వాగ్దానం చేస్తూ, ఇప్పుడీవిషయాన్ని పారిశ్రామిక మంత్రి శ్రీ టి. వి. పయి అధ్యక్షతన గల ఉన్నత స్థాయి సంఘం పరిశీలిస్తోందని ఆయన వివరించారు. మంత్రి ప్రసంగానికి అంతరాయం కలుగచేస్తూ, వ్యవసాయోత్పత్తుల ధరలకూ, పారిశ్రామికోత్పత్తుల ధరలకూ మధ్య గల వ్యత్యాసాలను గురించి ప్రముఖ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ బిభూతి మిశ్రా ప్రస్తావించగా, అది నిజమేనని శ్రీ సుబ్రమణ్యం అంగీకరించారు. గ్రామీణ ప్రజల వాడకం సరుకుల విషయంలో సరుకులవారీ ధరల నిర్ణాయకసంఘాలు ఏర్పాటు చేయదగునని సూచించారు.

ప్రభుత్వ గోదాములలో 130 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు నిల్వ ఉన్నాయని ఆయన తెలియజేశారు.

ఆదాయం పన్ను చట్టం 9వ షెడ్యూల్లలో చేర్చదగు పరిశ్రమ జాబితాను బాగా ఆలోచించి తయారుచేయడం జరిగిందని, ఈ విషయాన్ని యేటేటా పరిశీలించి ఈ జాబితాలో మార్పులు చేయవచ్చునని చెప్పారు.

అత్యవసర పరిస్థితి ప్రకటనవల్ల కలిగిన లాభాలను వివరించి, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వాన్ని అభినందించారు.

చైనా, పాకిస్తాన్లతో మన సంబంధాలలో ఇటీవల కనుపించిన మెరుగుదల దేశ భవిష్యత్తుకు ఎంతో మేలు చేకూర్చగలదని చెప్పారు. అత్యవసర పరిస్థితివల్ల లభించిన అవకాశాలను మనం బాగా గ్రహించాం. అభివృద్ధి, సాంఘిక చైతన్యంతో కూడిన నూతన శకంలో మనం అడుగుపెట్టాం" అన్నారాయన.

హైద్రాబాద్ విముక్తి ఉద్యమ వీరులకు పింఛన్!

న్యూఢిల్లీ, మే 18 : పించనుమంజూరు చేసే విషయంలో 1939 నాటి హైదరాబాద్ విమోచన ఉద్యమంలో పాల్గొన్న వారిని స్వాతంత్ర్య యోధులుగా పరిగణించటాన్ని గురించి ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటుంది.

దేశీయాంగమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి, తన మంత్రిత్వశాఖ తాలూకు సంప్రదింపులసంసం సమావేశంలో యీ హామీ యిచ్చారు.

బ్రిటిష్ సైనికుల ఎవరెస్ట్ ఆరోహణ

ఖట్మాండు, మే 17 : ఎవరెస్టు పర్వత శిఖరానికి ఇద్దరు బ్రిటిష్ సైనికులు నిన్న మధ్యాహ్నానికి చేరుకో గలిగారు. వారిపేర్లు: సార్జెంట్, జె. హెచ్. స్టాక్స్, కార్పొరల్ ఎం. పి. లేన్, ఇద్దరు ప్రత్యేక విమాన సేవా విభాగం రెజిమెంటులో పనిచేస్తున్నారు.

ఇరువురూ మంచు తుఫాను తాకిడికి అలసట చెంది అస్వస్థులుగా పుట్టగోడుగా వారిని క్రిందికి తీసుకువచ్చే ఏర్పాట్లు చేస్తున్నామని నేపాల్ విదేశాంగ శాఖ ప్రకటించింది. 1953 తరువాత ఎవరెస్టు ఆరోహించిన వారిలో వీరు 51, 52వ ఆరోహకులు.

గూర్ఖా హిమాల్ మంచి క్రిందికి దిగుతుండగా ప్రమాద వశాత్తు మరణించిన ఫ్రెంచి సర్వతోముఖులు క్రిస్టినిఎర్లెట్, ఫ్రాన్సిమోన్, సోర్‌బ్రస్ శవాలను ఇవతలకు తీసుకు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాద సంఘటన ఈ నెల 5న సంభవించింది.

కాకినాడ రేవుద్వారా రష్యాకు పొగాకు ఎగుమతి

కాకినాడ, మే 17 : రష్యాకు రు. 6 కోట్ల ఖరీదు చేసే పొగాకు 16756 పెట్టెలలో నింపి ఒక రష్యన్ నౌక ద్వారా ఎగుమతి చేయడం నిన్న పూర్తయింది. రెండు ప్రయాణాలు కంపెనీలు ఈ సరుకు ఎగుమతి చేస్తున్నాయి.

1975 కి ముందు మద్రాసు నుంచి ఈ ఎగుమతులు జరిగేవి. కాని ఇప్పుడు ఇక్కడకు మార్చారు. దానితో కొన్ని లక్షల రూపాయలు ఆ కంపెనీలకు ఆదా అయింది.

ఫరక్కాపై బాంగ్లా పట్టణంలో దాడులు

మాల్డా (పశ్చిమ బెంగాల్), మే 17: నిన్న ఉదయం ఇక్కడ ఫరక్కా పూర్వరంగపు ప్రారంభం కావడానికి ముందు మవులానా భాసానీ అనుయాయులు కొందరిని అరెస్టు చేయడంతో రాజషాహి పట్టణంలో గొడవలు జరిగి శాంతిభద్రతలకు సంబంధించిన సమస్య ఏర్పడింది.

రష్యాలో తీవ్ర భూకంపం

మాస్కో, మే 18 : వాయవ్య ఉజ్బెక్ స్తాన్‌లో నిన్న ప్రాతఃకాలం తీవ్రభూకంపం సంభవించిందని టాస్ తెలిపింది. ముఖ్యంగా గాజిలి సెటిల్మెంటు, టాండిబులక్ సమర్ ఖండ్, బుఖారా పట్టణాలు ఈ తాకిడికి గురయినవి. వార్తా సంబంధాలు నిచ్చిన్న మయినవి. నష్టాల వివరాలు ఇంకా అందలేదు.

తాష్‌కెంట్‌లో ఐదు— పాయింట్ల వేరకు భూమి అదురుడు రికార్డు చేయబడింది.

రాజధానిలో మహిళలకు కుట్టు మిషన్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 17 : సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ఇవాళ సాయంత్రం హిమాయత్ నగర్‌లో ఆదర్శబస్తీ సంఘం, ఆదర్శ యువక సంఘాల ఆధ్వర్యాన సాంఘిక సంక్షేమ కార్యాలయం ద్వారా కుట్టుపని యంత్రాలను శిక్షణ పొందుతున్న మహిళలకు పంచి పెట్టారు. సమాజంలో పనానికి నగ ఉన్న మహిళలు చేతులు ముడుచుకు ఇంట్లో కూర్చుంటే కుటుంబాలు నడవవని, కుటుంబాలు నడవడానికి మహిళలు ముందుకు వస్తారని మంత్రి అన్నారు. ముందుకు వచ్చిన మహిళలకు ఉపాధి కల్పించడం ప్రభుత్వం ధర్మమని, నిరుద్యోగాన్ని నిర్మూలించే వరకు, దారిద్ర్యాన్ని పారద్రోలే వరకు ప్రభుత్వము, ప్రజలు నిద్ర పోరాదని ఆయన తెలిపారు.

జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శ్రీకృష్ణ మూర్తి స్వాగతమిచ్చారు. మహిళా సంక్షేమ మంత్రిణి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి సభకు అధ్యక్షత వహించి దేశసంపద పెంచడానికి మహిళల కర్తవ్యాన్ని గూర్చి ప్రబోధం చేశారు.

కార్మిక శాఖామంత్రి శ్రీ టి. అంజయ్య ప్రధాన అతిథిగా ఉండినారు. శాసనసభ్యురాండ్రు శ్రీమతి శాంతాబాయి, శ్రీమతి సుమిత్రాబాయి, భారత సేవక సమాజ అధ్యక్షులు శ్రీ ఎన్. సంపత్‌కుమార్, నగర యువజన కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ కె. నైనా గిరి, శ్రీ ఎం. బలరాం, శ్రీ ఎస్. కె. రాజశేఖర్, శ్రీ సి. హెచ్. వెంకటేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ మహ్మద్, యూసఫ్‌ఖాన్ అభినందనలు తెలిపారు.

శ్రీయుతులు ఎం. శివశంకర్, ఎం. శంకరయ్య, ఎస్. కొండయ్య, ఎం. ఎ. కరీం, ఎ. యాదగిరి, ఎం. చెన్నయ్య, కె. సాయిలు, పి. యాదయ్య, బి. యాదయ్య, పి. ఈశ్వర్, ఎం. నరసింహులు, కె. రామనర్సయ్య, ఎ. కిష్టన్‌రావు, పి. స్వామి ప్రభృతులు సభలో పాల్గొన్నారు.

రాజమండ్రిలో జూదరుల అరెసు

రాజమండ్రి, మే 17 : డి. ఇ. ఎస్. పి. శ్రీ కె. సిహెచ్. వెంకటరెడ్డి నాయకత్వాన పోలీసులు నేడు ప్రాతః కాలం రెండుప్రాంతాలలో దాడులు జరిపి జూదమాడుతున్న42 మందిని అరెస్టు చేశారు. వారిలో పెద్దలు, పరిసర గ్రామాలకుచెందిన వ్యాపారస్తులు భూస్వాములు కూడా వున్నారు.

బహిరంగ స్థలాలలో అసభ్య ప్రదర్శనలకు దిగిన 14 మంది స్త్రీ పురుషులను కూడా నిర్బంధంలోకి తీసుకున్నారు.

30 వేలు విరాళం

వరంగల్, మే 17 : ఆర్థిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డిని సన్మానించడానికి నిన్న ఏర్పాటు చేయబడిన బహిరంగ సభలో పోతన స్మారక మందిర నిర్మాణానికిగాను రు. 30 వేల మేరకు విరాళాలు వసూలైనాయి.

ఈ మందిరాన్ని నిర్మించడానికిగాను ప్రజలు కూడా విరాళాలను అందజేయాలని శ్రీ రంగారెడ్డి, శాసన సభ్యులు శ్రీ పి. ఉమారెడ్డి ఈ సభలో విజ్ఞప్తి చేశారు. ఆ వెంటనే అక్కడికక్కడ రు. 30 వేలు వసూలైంది.

వాషింగ్టన్, మే 17: అమెరికా అధ్యక్ష పదవికి నవంబరులో జరిగే ఎన్నికలలో శ్రీ ఫోర్డు విజయం సాధించినా విదేశీవ్యవహారాల మంత్

గంటల పంచాంగం

శ్రీ దుర్మనామ సం. వైశాఖ బహుళ పంచమి 1976 వ సం. మే 18 మంగళవారం బహుళ పంచమి వ. 2—03 ఉత్తరాషాఢ రా. 12—58 వర్జ్యం వ. 8—58 ల 10—34 దు వర్జ్యం తె. 5—06ల. 1976 వ సం. మే 19 బుధవారం బహుళ షష్ఠి వ. 1—47 శ్రవణం రా. 1—46 శేష వర్జ్యం ఉ. 6—45.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

ఆంధ్రపత్రిక

ఒరు లెయవి యొనరించిన
వరవర యుత్రపయాసము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణనము పరమ ధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ నల నామ సం. వైశాఖ బహుళ పంచమి మంగళవారం

ప్రపంచ బాంకు నివేదిక

భారతదేశపు అభివృద్ధిని గురించి యింకా ఎవరికైనా అపోహలు, అనుమానాలు వుండివుంటే, ప్రపంచ బాంకు యిప్పుడు వెలువరించిన నివేదికవల్ల అవి చాలా మటుకు తొలగిపోగలవని అనుకోవచ్చు. భారత దేశానికి సహాయంచేసే ఋణదాతల బృందంకోసం తయారుచేసిన యీ నివేదికలో భారతదేశం 1975–76 లో వివిధ రంగాలలో ఎంతటి అభివృద్ధి సాధించినదీ ప్రపంచ బాంకు పేర్కొనడం జరిగింది. 75–76 లో ఆదివరకెన్నడూ లేనంత స్థాయిలో 11 కోట్ల 40 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు పండించిందని, పెట్రోలు, ఉక్కు, బొగ్గు, సిమెంటు ఉత్పత్తులను పెంచుకోగలిగిందని, విద్యుచ్ఛక్తి కొరతను అధిగమించిన దని, ద్రవ్యోల్బణాన్ని, ధరలను బాగా అదుపు చేయగలిగిందని, అంతర్జాతీయ వ్యాపార లావాదేవీలలో వ్యత్యాసాన్ని తగ్గించి 800 కోట్ల డాలర్ల విలువమేరకు విదేశీ ద్రవ్య నిల్వలను పెంచుకున్నదని, విశేషించి పరిపాలనా సర్వీసులలో, ప్రభుత్వ రంగం సంస్థలలో సామర్థ్యాన్ని ఇనుమడింప చేసినదని యీ నివేదికలో విశదపరచింది.

కడచినసంవత్సరాలలో ముఖ్యంగా 72 నుంచి 74 వరకూగల పరిస్థితితో పోల్చిచూస్తే, ఏమరుచూడని అనేక యిబ్బందులను అధిగమించి, సాధించిన యీ అభివృద్ధి సామాన్యమైనదని ఎవరూ అనలేరు. ముఖ్యంగా ద్రవ్యోల్బణాన్ని అరికట్టి, ఆర్థిక వ్యవస్థను తిరిగి కుదుటపడేట్లు చేయడంవల్ల కలిగిన ప్రయోజనాలెటువంటివో, ప్రభుత్వం తీసుకున్న వివిధ చర్యల వల్ల అభివృద్ధి కృషికి వింతటి పూతం లభించిందో యిక్కడి ప్రజలకు అనుభవ పూర్వకంగా తెలిసిన విషయమే. ఈ పరిస్థితిని గుర్తించకుండా భారతదేశం అభివృద్ధికి చేస్తున్న కృషి ఏమీ లేదని, కేవలం తమ సహాయంపైనే అంతా ఆధారపడి వున్నదని విదేశాలలో అనుకునేవారు కొందరు లేకపోలేదు. అటువంటి వారి అభిప్రాయము తుద్ద పొరపాటు అని యీ నివేదికను బట్టికూడా స్పష్టమవుతోంది.

కడచిన పాతిక సంవత్సరాలలో పంచవర్ష ప్రణాళికల అమలుకు భారతదేశము తీసుకున్న విదేశీ సహాయం, మొత్తం ప్రణాళిక పెట్టుబడితో పోల్చిచూస్తే చాలా తక్కువ అత్యవసరమైన దిగుమతులకు, ఋణాల వాయిదాల చెల్లింపులకు ఉపయోగపడుతుందనే ఉద్దేశముతో ఆ సహాయం స్వీకరించడం జరిగింది. అదైనా 1960–69 నుంచి క్రమంగా తగ్గుతూ 72–73 నాటికి పూర్తిగా దిగనాసిల్లింది. ఇటీవల పరిస్థితి కొంత మెరుగయినా ఆశించినంతగా ఆ సహాయం లభిస్తున్న జాడలేదు. సాధ్యమైనంతవరకు ఎవరి సహాయంలేకుండా స్వశక్తిపైనే ప్రణాళికా కార్యక్రమాలు అమలు జరుపుకోవాలన్నది ప్రభుత్వ లక్ష్యం అయినా, తమ అదుపులో లేని కొన్ని అంతర్జాతీయ పరిస్థితులవల్ల, విశేషించి అత్యవసరంగా దిగుమతులు చేసుకోవలసిన సరుకుల వెలలు పెరిగిపోవడం, చమురు విషయంలో పెద్దసంక్షోభమే ఏర్పడి, విదేశీ ద్రవ్యార్జనలో ఎక్కువభాగం దానికే హరించుకపోవడం, దీనికితోడు వెనుకటి ఋణ తీర్మాన బాధ్యతలుకూడా ఎదురవడంవల్ల విదేశీ సహాయం వింతో కొంత తప్పనిసరి అవుతోంది. ఇప్పుడు భారత ఎగుమతులు 16 శాతం పెరిగి, వెనుకటికన్నా ఎక్కువ ఆర్జించే అవకాశంవున్నా దిగుమతుల విధానం సడలింపువల్ల పరిస్థితిలో పెద్దమార్పేమీ వుండకపోవచ్చు.

ఈ నెలాఖరులో పారిస్‌లో సమావేశం కాబోతున్న భారత ఋణదాతల బృందం, భారతదేశం అవసరాలను, యింతవరకూ అది సాధించిన అభివృద్ధిని అర్థం చేసుకొనియితోధికంగా తోడ్పడగలదని, ముఖ్యంగా నిరంతరమైన సహాయంవల్ల భారత ఆర్థిక వ్యవస్థ అత్యున్నత స్థితికి పోగలదన్న ప్రపంచ బాంకు సలహాను అది పాటించగలదని ఆశించవచ్చు.

చితకుట ప్రాథమిక పశువైద్యశాల నూతన భవనానికి ప్రారంభం

ఆదోని, మే 17 : ఆలూరు సమితిలోని చింతకుంట గ్రామంలో ప్రాథమిక పశువైద్యశాల నూతన భవనానికి బిల్లా పశువైద్యశాఖాధికారి శ్రీ కె. నరసింహమూర్తి ప్రారంభోత్సవం చేశారు. సభకు సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ హెచ్. పి. వీరారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ సి. వెంకోబరావు స్వాగతం చెప్పారు.

గ్రామస్థులు ప్రభుత్వ సహాయము పొందకుండా విరాళములనే రు. 15 వేల వ్యయంతో నూతన భవనాన్ని నిర్మాణం చేసుకొన్నారని ఆయన తెల్పారు.

విడాకులు ఎందుకు?

హిందూ వివాహాల చట్టాన్ని సవరిస్తూ పార్లమెంటు కొత్త బిల్లు ప్రవేశపెట్టింది, ఆమోదించి అమలులోకి తెచ్చింది. ఈ సవరణకు కారణం—మహిళా ప్రతినిధి సంఘంవారి సూచనలతో కొన్ని: హిందూ స్త్రీకి వివాహం చట్టంలోనే వున్న కొన్ని లోపాలు. అనవసరము, బాధాకరముగా పరిణమించిన కాలయాపనను అరికట్టాలన్న ఉద్దేశము చాలామంది ప్రముఖులు సూచించారే. ఈ కాలయాపనవల్ల విడాకులు కోరుతున్న భార్యకుగాని, భర్తకుగాని లాభం లేదు సరికదా మానసికమైన వత్తిడి ఎక్కువ. గృహ వివిధత్రికి కారణాలు ఏమిటి? అంటూ యిప్పుడు అరాలు తీయడమే అనవసరము. ఎందుకంటారా? గృహ జీవితము అన్నది చాలా వ్యక్తిగతమైన విషయం. ఎంత చెప్పినా 'చప్పుకొన్నంత మాత్రమే' తెలుస్తుందిగాని అనుభవించినంత అర్థంకాదు. మొన్న నొక లాయర్ స్నేహితురాలు—బాగా అంది—'ప్రసవ వేదనలా—యిదీనూ' అని. ఎంత నిజం. సంసారికమైన సాధక బాధకాలు భార్యా భర్త లిద్దరికీ బాగా తెలుస్తాయి. వారిద్దరిమధ్య పొత్తు చెడి, యిక కలిసి బ్రతకడం అన్నది అర్థం లేనిది అనుకున్నప్పుడు—వారు విడాకులు పుచ్చుకోడంలో ఆశ్చర్యము లేదు. పిల్లలున్నప్పుడే—కొంత యిబ్బంది.

ముఖ్యంగా స్త్రీలకి. తన మనస్సును, శరీరాన్ని చంపుకొని స్త్రీ చాలా పరిస్థితులలో జీవచ్ఛవంలాగా కాపురం సాగిస్తోంటుంది. పిల్లలపై మనోవికారం ఎదుబలోకేక్ష. ఇదే అలుసుగా తీసుకొని, పసివాళ్లను ఎగా పెట్టి హింసలుపెట్టే భర్తలు లేకపోలేదు. ఇన్నాళ్లూ చట్టం విడాకుల సంబంధంలో పూర్తిగా పురుష పక్షపాతంగానే వుండడం అతిశయోక్తి కాదు. కోర్టు తనకి పిల్లల్ని యివ్వకపోవడం—పిల్లల్ని చూడకోకుండా తా సురణలేస్తున్న భయంవల్ల మానసికంగా క్రుంగిపోయి ఆదిమ—కాపురంలో—కాంప్రమైజ్ అయి కాంజుగల్ రైట్స్‌కి తల ఒగ్గి బ్రతుకుతోంది. అంతే కాదు— వ్యాయబద్ధమైన ఎడబాటు కాలము ఎక్కువ కావడం కూడా మగవారి పక్షానికి అనువుగా వుంది. ఈ వ్యధి లోపల, ఏదో ఒక వంకన భార్యను రప్పించడం, సాక్ష్యంలో చూపించడం జరిగి, తిరిగి యీ గడువుకాలం మొదటికి రావడం కూడా పరిపాటే.. భార్యా భర్తలు ఒక ఇంట కనిపించడమే బుజాచాస్తే వాళ్లు కలిసి వున్నట్టేనని బుజా చేయడం సులువంట. ఈ రీతిగా పిల్లల మనోవికారంలో పడి ఆదిమ బోబిలో చిక్కుకున్నట్లు చట్టపు ఇరుకు చట్రాలలో బిగిసుకుపోతోంది.

ఇప్పటి ఒక ఎత్తు. సాంఘికమైన చిన్న చూపు ఒక ఎత్తు. కోర్టు కెక్కిన సంసారాన్ని గౌరవించరు మనవాళ్లు. అదే పెళ్ళాన్ని తన్ని ఎగతోసినా కాలుకు లిన్నా భరవాలేదు. భార్యా భర్తలు ఒకరి వొకరు ఒదిలేసుకుంటే పట్టించుకోని వాళ్లు విడాకులు తీసుకుంటే బుగ్గలు నొక్కుకుంటారు. ఇది మన ద్వంద్వ నీతికి మచ్చుతునక.

కుటుంబంలో కలతలు రాకుండానే ఉండాలి. అవి తలెత్తాక వీలిగిన మనస్సులు సర్దుకు బ్రతుకునప్పుగానీ, ఏకం అయి బ్రతకడం అన్నది కల్లా ఎన్నో అవసరాలవల్ల కలిసి సాగిపోతవన్నట్లు. కాని అది కుదరనప్పుడు విడాకులూ తప్పవు. విడాకుల కేసులు యిప్పటిదాకా యిట్టవిరో ఎవరో ఒకరు కోరితేనే సభ్య విచారణలో సాగేవి. ఈ మారు చేసిన చట్టంవల్ల ఆడిగినా, అడగకపోయినా—విడాకుల కేసులు—రహస్య విచారణలో సాగుతాయి. ఇదొక పరిణామ కిల్లలకి. పెద్దలకి కూడా విడాకులు పుచ్చుకున్నాక వివాహం కూడా త్వరలోనే చేసుకునే అవకాశం కలిగించడం కూడా మంచిదే. స్త్రీ జీవితంలో సుఖంగా బ్రతికే కాలం సరిపోతే తక్కువ.. అందులో యీ కాలయాపనలు ఎంతగా తగ్గిస్తే అంత మంచిది.

ఇదివారి దృష్టిలో

కె. రామలక్ష్మి

కాళేశ్వర క్షేత్ర జీర్ణోద్ధరణకు భక్తుల విరాళాలు

హైదరాబాదు, మే 17: శ్రీ కాళేశ్వర క్షేత్ర జీర్ణోద్ధరణ నిధికిగాను 'ఆంధ్రపత్రిక' కార్యాలయానికి ఇవాళ అందిన మరి కొన్ని విరాళాల వివరం క్రింద ప్రచురిస్తున్నాం:—

ప్రారంభ నిల్వ	రు. 110,829.78
1. శ్రీయుతులు సంచేపూడి పర్వతబ్రహ్మయ్య, అంజనేయులు, పూనె—50	20.00
2. శ్రీ కె. బాలరత్నం, షక్కర్‌నగర్	10.00
3. శ్రీ బచ్చు వెంకట సుబ్బయ్య శెట్టి, అత్తగడ్డ	11.00
	110,870.78

విజయవాడలో

ప్రారంభనిల్వ	రు. 4685.15
శ్రీ బి. ఎస్. వేణు, విజయవాడ	10.00
శ్రీమతి జి. వెంకట్రావమ్మ, విజయవాడ	10.00
శ్రీ కె. వి. ఎస్. రాజు, విజయవాడ	10.00
శ్రీ కె. శివప్రసాద్, వరంగల్	25.00
శ్రీ గుడవల్లి రాధాకృష్ణమూర్తి, సంగం జాగర్లమూడి	11.00
శ్రీ మెడెం ఉగ్రనరసింహులుశెట్టి అండ్ సన్స్, పులివెందుల	11.00
శ్రీ జి. వెంకట నాగేశ్వరరావు, గురవాయిగూడెం	10.50
	4,772.65

హైదరాబాద్‌లో బంగారం-వెండి ధరలు

హైదరాబాదు, మే 17:—

వెండి కిలో
—కొనుగోలు ధర రు. 1235—00
అమ్మకపు ధర 1250—00
,, 10 గ్రాములు ధర 13-00
బంగారం తులం
కొనుగోలు ధర రు. 602—00
తులం అమ్మకపు ధర రు. 606—00

ఆకాశవాణి

మంగళవారం-మే 18

హైదరాబాదు-ఎ

ఉ. 6—10 భక్తిరంజని 7—30 చిత్రసీమ 8—25 జిల్లా సమాచార లేఖ 8—30 కె. పద్మ:గానం.

మ. 12—05 కె. పద్మ:గానం 12—20 హిందీపాటం 12—40 కార్మికుల కార్యక్రమం 1—00 చిత్రసీమ 1—20 పాడి పంట 1—30 వనితా వాణి.

సా. 5—30 ఈపాట నేర్చుకుందాం 5—45 సంగీత సుధ:నాదముని బాండ్ 6—35 గ్రామసీమలు 6—55 మాటా మంతి 7—15 గ్రామస్థుల రేడియోగోష్ఠి: ప్రత్యుత్తర వేదిక నువ్వు పంట హెచ్చుదిగు బడికి వంగడం: పరిచయం 7—45 ఈనాటి విషయం 8—00 నాటకం 8—30 భారత భారతి 8—45 కుటుంబ నియంత్రణ పాటించే పద్ధతులు: చర్చ 9—45 రాగం, తానం, పల్లవి పిహెచ్. భాస్కర్: గానం

హైదరాబాదు-బి

ఉ. 9—05 జ్యోత్స్నాచందావల్కర్: గానం. రా. 8—25 శాస్త్రీయ సంగీత్ 8—35 సుగమ సంగీత్ 9.00 జ్యోత్స్నాచందావల్కర్: గానం 9—30 నైరంగ్.

యువవాణి

ఉ. 7—05 కర్ణాటక సంగీతం 7—50 రేడియో కళాశాల, అవుషధాలు కల్తీ నివారణ: రూపకం సమర్పణ: ఇ. కృష్ణారావు చిత్రసీమ. 8—30 బిరల్ కళామేళ పాక్ గజ్లే.

సా. 5—30 ఉర్దూ కార్యక్రమం 6—10 హిందూస్థానీ సంగీతం 6—25 పాశ్చాత్య సంగీతం 7—05 రంగులతెర ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ కల్చరల్ అసోసియేషన్ సభ్యుల సమర్పణ చిత్రసీమ, క్రీడాలోకం.

విజయవాడ

ఉ. 6—10 భక్తిరంజని దేశభక్తిగేయం, రామదాసు కీర్తనలు భజనలు 7—30 లయ విన్యాసం 7—45 చిత్రతరంగిణి 8—25 జిల్లా సమాచార లేఖ 8—30 మహేంద్రవాడ కామేశ్వరరావు: వయొలిన్.

మ. 11—45 చిత్రతరంగిణి 12—05 మహేంద్రవాడ కామేశ్వరరావు: వయొలిన్, 12—40 కార్మికుల కార్యక్రమం 1—00 చిత్రతరంగిణి 1—20 పాడి పంటలు 1—30 వనితావాణి 2—10 చిత్రతరంగిణి.

సా. 5—30 సంగీత శిక్షణ (దేశభక్తి గేయం) 5—45 హిందీ పాటం 6—30 యువవాణి. 7—15 పంటసీమలు 7—45 హైదరాబాదువలె 8—00 ఇది ప్రేమకథ కాదు నాటకం, రచన: బి. హెచ్. రాతిరెడ్డి 8—30 పాన్సా—పాగడ 8—35 వాద్య బృందం 9—45 రాగం, తానం, పల్లవి పిహెచ్. భాస్కర్: గానం (హైదరాబాదు నుండి)

కడప

ఉ. 6—10 భక్తిరంజని: హనుమాన్ చాలీసా, భజనలు 6—40 సుభాషితాలుడా. పుట్టపర్తి నారాయణాచార్య 7—30 కర్ణాటక సంగీతం తాళ్ళూర్ కోటయ్యబృందం: నాదస్వరం 8—30 చిత్రమంజరి.

మ. 12—05 చిత్రంపాటి పల్లని నీడ నుండి 1—00 కర్ణాటక సంగీతం: తాళ్ళూర్ కోటయ్య బృందం: నాదస్వరం.

సా. 5—45 చిత్రమాం 6—50 రాయలసీమ ధరలు 8—00 నాటక 9—45 రాగం, తానం, పల్లవి (మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

మద్రాసు-బి

మ. 1—30 తెలుగు కార్యక్రమం గానలహరి, సినిమా పాటలు.

మాఢూరి సమస్య

రాచూరు బావి

(10 రు. బహుమతి పొందిన లేఖ)

మాఢూరిలో 800 మంది వోటర్లున్నారు. మంచినీటి బావిలో కొన్ని జీవుల సంఖ్య అత్యధికం.

దీని కృష్ణమావల్యులు, రాచూరు, పల్లెకోన పేట్టు, వయా, పట్టిప్రోలు [గుంటూరు]

మాయలూరు సమస్య

మాఢూరి హైస్కూలులో ఉపాధ్యాయుల కొరత వచ్చింది.

పి. జయప్రసాదరావు, మాయలూరు, కోవెలకుంట్ల తాలూకా [కర్నూలు].

మారాలు లేవు

మరుగుదొడ్లు వున్నాయి. కాని వాటికి మార్గాలు లేవు. ఇది చించివాడ సమస్య.

ఎం. రంగరాజు, సూరపరాజు కుమారుడు, చించినాడ, నరసాపురం తాలూకా [ప. గో.]

చిత్రవిచిత్రం

సందిగ్ధంలో పడ్డ సబ్ ఇన్‌స్పెక్టర్!

రాజుగారు నివసిస్తున్న మందిరానికి సబ్ ఇన్‌స్పెక్టర్ నేంచేశారు ఆరోజు. పోలీస్ అధికారి వెతుక్కుంటూ వచ్చాడంటే ఏదో కేస్ నిమిత్తమే అయివుండాలి. ఈ వాయా చిత్రం చూస్తే పోలీస్ అధికారి రాజు నేదారి శోభన్‌బాబును ఏదో ప్రశ్నిస్తున్నట్టుంది. ఆ ప్రశ్నకు సమాధానంగా ఒక లోనికత్తి తీసి, చూపిస్తున్నాడురాజు (శోభన్). నిస్సయం అర్థంగాక సందిగ్ధంలో పడ్డాడు సబ్ ఇన్‌స్పెక్టర్. రాజుగారి అంతరంగిక సంబంధాలు రాజబాబు పోలీస్ అధికారి వాలకం, వాచికం చూచి విస్మయాన్ని ప్రదర్శిస్తున్నాడు.

అందరికీ మంచిని చేసే రాజుపై ఏమిటో ఆ ఆరోపణ? ఎందుకో ఆ ఆరోపణ? శ్రీ లక్ష్మీ ప్రొడక్షన్స్‌వారి "రాజ వెడలె" సర్వచిత్రంచూస్తే, అనలు సంగతి అర్థమై పోతుంది.

హీ—మాన్ చిత్ర వేషధారణ చేసిన ఈ చిత్రం అతి త్వరలో వస్తుంది. ప్రజా వాహిని ముందుకు. అభిరుచిగల నిర్మాత వీ. పూర్ణచంద్రరావు నిర్మించిన ఈ చిత్రం సమర్థుడు తాతినేని రామారావు దర్శకత్వంలో సర్వాంగ సుందరంగా తయారైంది.

జయసుధ, జయప్రద, సత్యనారాయణ, రావు గోపాలరావు, నందమూరిబాలు ముఖ్య పాత్రధారులైన ఈ చిత్రానికి మహాదేవన్ సంగీతం, సత్యానంద్ రచన, కన్నప్ప చాయ, జి. వి. సుబ్బారావు కళ, కృష్ణస్వామి కూర్పు సకం నిడాం సహకరించాయి. లక్ష్మీ థార్టు నుంచి వచ్చే మంచిత్రాల్లో ఇదొకటి.

—శ్రీనివాస్.

"ఇటువంటి క్రూర సన్నివేశాల్ని సెన్సార్ చేయ్యరా?"

చిత్ర సమీక్ష:

చట్టాన్ సింగ్

బందిపోటు దొంగలంటే మానభంగాలు, హత్యలు, దోపిడీలు చేసే వారని జనానికి తెలిసివిషయం. అయితే స్త్రీలను గౌరవభావంతో చూస్తూ దుర్మార్గులను మాత్రమే జడ్జించే బందిపోటు దొంగలుకూడా కొందరు వుండివుంటారు. రాజశ్రీ పిక్చర్స్‌వారు విడుదలచేసిన చట్టాన్‌సింగ్ చిత్రంలో కథానాయకుడు చట్టాన్‌సింగ్ అలాంటి మంచి బందిపోటు దొంగ. చట్టాన్‌సింగ్ స్వతహాగా ఒక రైతు. అతడి భార్య లక్ష్మిని అతడి యజమాని బలాత్కరించబోగా లక్ష్మి ఎదిలో దూకేస్తుంది. లక్ష్మి చనిపోయిందని భావించి చట్టాన్‌సింగ్ తన పూర్వపు పేరును మార్చుకొని చట్టాన్‌సింగ్ పేరుతో బందిపోటు అవుతాడు. అయితే చివరలో అతడికీ, తప్పిపోయిన అతడి కొడుకుకీ సంఘర్షణ జరుగుతుంది.

చట్టాన్‌సింగ్‌గా ప్రేమనాథ్ నటన ఈ చిత్రంలో ఉత్కర్షణ, యోగితాబాలి, అరుణ ఇరానీ, అజిత్, వినోద్‌మెహ్రా ప్రభృతులు ఇందులో ఇతర ముఖ్య పాత్రలను పోషించారు.

కల్యాణ్‌జీ ఆనంద్‌జీల సంగీతం బాగుంది. కిదర్‌కపూర్ ఈ చిత్రాన్ని దర్శకత్వంచేశారు.

—వెంకట్రావ్.

కర్నూల్ డివిజన్ టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ సిబ్బంది సంఘం సమావేశం

కర్నూలు, మే 17: కర్నూలు డివిజన్‌కు సంబంధించిన అఖిల భారత టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ సిబ్బంది మూడవ, నాల్గవ తరగతి ఉద్యోగులు, లైన్ సిబ్బంది సభ్యుల సమావేశాన్ని డివిజనల్ ఇంజనీర్ (టెలిగ్రాఫ్) శ్రీ ఎ. లక్ష్మీనారాయణ ప్రారంభించారు. త్వరలో కర్నూలు డివిజన్ విభజన జరుగగలదని, ఆ తరువాత టెలిఫోన్ సౌకర్యాలు విస్తృతం కాగలవనీ ఆయన అన్నారు. కర్నూలు, ఆదోనిలో నాల్గవ తరగతి సిబ్బంది క్వార్టర్స్ నిర్మాణం అరు నెలలో పూర్తి కాగలవన్నారు. గుంతకల్, కర్నూలులలో సిబ్బంది కొరకు రెండు వైద్యశాలలు ప్రారంభించబడగలవన్నారు. శ్రీ ఎం. వి. అప్పిరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ సి. సూర్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీ ఎం. జనార్దనరావు, ఎన్. ఎ. గఫూర్, జి. వెంకటేశ్వరరెడ్డి, ఎ. రాజశేఖర్, తదితరులు ప్రసంగించారు, శ్రీ వెంకటస్వామి వందన సమర్పణ చేశారు.

(స్వ. వి.)

రేపటి ఫలం

18-5-1976 మంగళవారం

శక సం. 1898 వైశాఖ మాసం 27

మేషం:— అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. పుణ్య కార్యాలు చేస్తారు.

వృషభం:— మీ కార్యక్రమాల్లో అనుకూలత అభిస్తుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిథునం:— మీ ప్రయత్నంకు, ఆటంకాలు వస్తాయి. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు.

కర్కాటకం:— ప్రయోజనం గలదిరయాలు యేర్పడతాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

సింహం:— మీరు అనుకొనేది ఒకటి జరిగేదిమరొకటి కావచ్చును. దైనందిన కార్యాలు నెరవేరతాయి.

కన్య:— వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

తుల:— ఉద్యోగంలో గౌరవం కాగుతుంది. బంధువుల వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి.

వృశ్చికం:— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి.

ధనుస్సు:— సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

మకరం:— అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. బంధుమిత్రులను కల్సి కొంటారు.

కుంభం:—మీరు శ్రమపడినా, ఫలితం దక్కదు. ప్రయాణాల్లో ప్రయాసకు గురి కాగలరు.

మీనం:—వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది.

—మహేష్]

19 వ సర్గ

తదాశ్వాసయ హ్రీమంతం
కిం త్విదం యన్మహీపతిః
వసుధాసక్తనయనో
మందమ్రియతి ముంచతి 9

కనక ముందుగా నాయనను వోదార్చు. ఏదో గొప్ప తప్పు చేసినట్టు సిగ్గుపడుతూ తలవంచుకుని నేలచూస్తూ కన్నీరు కార్చడం ఎందుకాయన?

గచ్ఛంతు చైవానయితుం
దూతాశ్శీఘ్రజవైర్హయైః
భరతం మాతులకులా
దద్యైవ నృపశాసనాత్ 10

జవనాశ్వారూఢులై దూతలు యీ వెంటనే తాతగారింటికి వెళ్లి మహారాజు ఆజ్ఞ అని చెప్పి భరతుణ్ణి తీసుకొనివచ్చేట్లు చెయ్యండి.

దండకారణ్య మేసోహం
గచ్ఛామ్యేవహి సత్వరః
అవిచార్య పితుర్వాక్యం
సమాపస్తుం చతుర్దశ

క్షణం ఆలస్యం చెయ్యక, నాయనమాటకి ఎదురు చెప్పక నేను ఇప్పుడే దండకారణ్యానికి వెళ్తున్నాను. పధ్నాలుగు సంవత్సరాలూ వనవాసం చేస్తాను.

(అవిచార్య విమర్శించక అని చెప్పవచ్చు. ఎదురు చెప్పక' అని నేను వ్రాశాను. పై అర్థం దానిలో వస్తుంది.)

కైకప్రేరణ

సాప్యేవం తస్య తద్వాక్యం
శ్రుత్వా రామస్య కైకయీ
ప్రస్థానం శ్రద్ధధానా హి
త్వరయామాస రాఘవమ్ 12

రాముని మాటవిని కైక పరమానంద భరితురాలయింది. రాముని వనవాస ప్రయాణానికి తొందర పెట్టుతూ యిలా అన్నాది.

ఏవం భవతు యాస్యంతి
దూతాశ్శీఘ్రజవైర్హయైః
భరతం మాతులకులా
దుపావర్తయితుం నరాః 13

రామా! ఆలాగేకానీ! జవనాశ్వారవుతులు త్వరగా తాతగారింటినుంచి భరతుణ్ణి తీసుకొని రావడానికి వెళ్లుతారు.

తవ త్వహం క్షమం మన్యే
నోత్సుకస్య విలంబనం
రామ! తస్తాదిత శ్శీఘ్రం
వనం త్వం గంతుమర్హసి 14

మరి యీ లోపల నువ్వు ఆలస్యం చెయ్యక అడవికి వెళ్లడం మంచిది. మనసారా అంగీకరించావు కనక ఆ ఉత్సాహాన్ని బట్టి చెప్తున్నాను.

(భరతుడు వస్తే అన్నపై ఉన్న భక్తితో రాముణ్ణి అడవికి వెళ్లనియ్యడు. అందువల్ల త్వరగా నీ అరణ్య ప్రయాణం సాగించు! అని కైక తొందర చేస్తూంది.)

వీడాన్వితః స్వయం యచ్చ
పృథ స్త్వాం నాభిభాషతే
నైతత్కించి న్నరశ్రేష్ఠ!
మన్యురేషో పనీయతామ్ 15

పట్టాభిషేకం చేస్తానని నలుగురిలో చెప్పి రాముణ్ణి ఇప్పుడు అడవికి పో అని ఎలాగు చెప్పడం అని యీయన సిగ్గుపడుతున్నాడు. నీతో మాటాడక పోవడానికి అదే కారణం. నువ్వు ఆలస్యం చెయ్యక ప్రయాణం సాగించి యితని విచారం పోగొట్టు.

(సశేషం)

అయోధ్యా కాండ

యామిజాల పద్మనాభస్వామి

రాలూ వనవాసం చేస్తాను.

బొమ్మ



వేలం ప్రకటన

ధాన్యం వేలం ప్రకటన

గుంటూరుజిల్లా రేపల్లెతాలూకా పెదపులి పర్రు గ్రామములో వేంచేసియున్న శ్రీ వరద రాజస్వామివారి దేవాలయభూములకు రైతులు వద్దనుండి 1975-76వ సం. మక్తా తాలూకు వసూలుచేసి గోడౌనులో నిల్వచేసిన అక్కుర్తి ధాన్యము 230 బస్తాల 43కిలో గ్రామముల (రెండు వందల ముప్పది బస్తాల వలు బదిమూడు కిలోగ్రాములు)ను 24-5-1976వతేది సోమవారము సాయం త్రము 3గంటలకు పెదపులిపర్రు గ్రామంలో శ్రీ వరదరాజస్వామివారి దేవాలయము వద్ద దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారుల సమక్షములో 4 (నాలుగు) లాటులుగా (లాట 1కి సుమారు 58 బస్తాలు) బహిరంగవేలములో అమ్మబడును. వదరు పాటలో పాల్గొనదలచినవారు కూటు 13 500 (యిరువై వందల రూపాయలు)చొప్పున ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలయును. పెట్టు పాట దారుని దరావత్తు తప్ప మిగతా వారి దరావత్తులు పాట అయిన వెంటనే తిరిగి యివ్వబడును. ధాన్యము తూకము బస్తా 13 గోతిముకాకి 75 కిలోగ్రాములు. మిగత షరతులు పాటకాలమునందు తెలియజేయబడును. మిగతా వివరములు దేవాలయము ఆఫీసునందు అడిగి తెలుసుకొనవచ్చును.

శ్రీ వరదరాజస్వామి దేవాలయము

పెదపులిపర్రు, 12-5-76 } ఆర్. వి. కృష్ణారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

వీలునామా నోటీసు

W. E. No. 3 of 1976

తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా మహేంద్రవాడ గ్రామ కాపురస్తులు అయిన మణుగుల సూర్యనారాయణమూర్తి గారి భార్య గంగమ్మ 6-1-1971 తేదీన వ్రాయించి నికాని చేసినట్లు చెప్పబడుతున్న వీలునామాలో అయి 14-2-1956 తేదీన వెం. 11రుగా ఈ ఆఫీసులో రిజిస్టరీ చేయించిన వీలునామాను రద్దు చేసుకున్నట్లునూ, ఈవీలునామా రీత్యా ఆమె అంతరము మహేంద్రవాడ గ్రామం తాలూకా యు.2-28ట్లున్న కొప్పవరం గ్రామంతాలూకా యు 1-71ట్లు భూమిని ఆమె జేష్ఠ దవుహిత్రుడైన సూర్యవెంకట కృష్ణంబికారావుకున్ను, మహేంద్రవాడ గ్రామంతాలూకా మిగిలిన యు. 2-28ట్లు (భూమి)ను చెట్టేటర్య కుమార్తె అయిన కన్నతల్లి అనే రేవతి మార్ పర్వలక్ష్మి ఆమెజీతకాలం అనుభవించుటకున్న ఆమె అనంతరము పదరు భూమి చెట్టేటరి యొక్క దవుహిత్రులు (1)సూర్యవెంకటకృష్ణ అంబికారావు (2)శ్రీనివాసు (3) సూర్యవెంకట రామకృష్ణ అను ముగ్గురు సంపూర్ణహక్కులతో అనుభవించుటకును మరియు మహేంద్రవాడ గ్రామము తాలూకా యు. 3-49ట్లు భూమి చెట్టేటరు 2, 3 దవుహిత్రులైన శ్రీనివాసు, సూర్యవెంకట రామకృష్ణ అను వారలు, ఆమెఅనంతరము సంపూర్ణహక్కులతో అనుభవించుటకును మరియు మహేంద్రవాడ గ్రామము తాలూకా యు. 3-49ట్లు భూమి చెట్టేటరు 2, 3 దవుహిత్రులైన శ్రీనివాసు, సూర్యవెంకట రామకృష్ణ అను ముగ్గురు సంపూర్ణహక్కులతో అనుభవించుటకును మరియు మహేంద్రవాడ గ్రామంలోని వివేచన స్థలం, మేడలున్ను, పెంకుటిసావిడి, దూడసావిడి వగైరా కట్టడములు చెట్టేటభు కుమార్తె కన్నతల్లి అనే రేవతి మార్య సర్వలక్ష్మి స్వాధీనం పొందిజీవిత కాలపు అనుభవపు హక్కుతో అనుభవించుటకున్న ఆమె అనంతరము పదరు ఆస్తి చెట్టేటరు దవుహిత్రులుముగ్గురూ సమ వాటాలుగా సంపూర్ణ హక్కులతో అనుభవించుటకున్ను, మరియు చెట్టేటరు యొక్క రెండవ మూడవ దవుహిత్రుల వివాహములకు ఒక్కొక్కరికి రు. 15000 చొప్పున మొత్తం రు.30000లు లోను చెట్టేటరు పెద్ద దవుహిత్రుడైన సూర్యవెంకట కృష్ణంబికారావు రు.15000లున్నూ, మిగిలిన రు.15000 చెట్టేటరు యొక్క 2, 3 దవుహిత్రుల ఇద్దరూ చెరిసగము చొప్పున భరించుకొనునయిన్ను, మరియు వార్లకు చెట్టేటరు ఇచ్చిన అమ్మలపైన అప్పుచేసిగాని వార్లకు ఇచ్చిన భూమిలో కొంత విక్రయించిగానిపైన వ్రాయించిన ప్రకారము పదరుఖర్చుమొత్తము వారు భరించుటకున్ను, మరియు చెట్టేటరి యొక్క జీవిత కాలములో ఆమె కుటుంబపు పరముబట్టి బుణములు అవసరమైనచోట పదరుబుణములున్ను, చెట్టేటరు అనంతరము ఉత్తర క్రియలకయ్యే ఖర్చులున్ను, చెరిసగము చెట్టేటరు చేస్మా దవుహిత్రుడున్ను తక్కిన చెరిసగము చెట్టేటరు 2, 3 దవుహిత్రులున్ను చెరిసగము చొప్పు భరించుటకున్ను మొదలగు షరతులతో ఒకవీలునామా వాసినట్లున్నది పదరు చెట్టేటరు తేది 23-2-1976న మరణించినట్లున్ను తెలుపులూ ఒక వీలునామా రిజిష్టరు నిమిత్తము 1976 సం. మే నెల 6వ తేదీన చెట్టేటరు మొదటి దవుహిత్రుడైన సూర్యవెంకటకృష్ణ అంబికారావు ఈ ఆఫీసులో దాఖలు చేసియున్నారు. పదరు వీలునామా ఉత్పత్తిని గురించి ది 4-6-76 తేదీని పనిలు సం.10-30లకు ఈ ఆఫీసులో విచారణ జరుగును. కనుక ఈ వీలునామా రిజిష్టేషను విషయమున ఆక్షేపణదారులు ఎవరైనా ఉన్న ఎడల వారు వ్యయముగాగాని, వ్రాతరూపముగాని పదరు వారుదారు సాక్షి సాధనములతో హాజరయి ఆక్షేపణతెలుపుకొనవచ్చును. సాక్షులను సమసు చేయించుకొనువారు వారుదారు తేదికి 10రోజులు ముందుగా హాజరయి అందుకు అవసరమయిన రుసుము చెల్లించుకొని సాక్షులను సమసు చేయించుకొనవలసినదిగా యిందు మూలముగా తెలియజేయడమైనది.

సి. నాగేశ్వరరావు, సబ్ రిజిస్ట్రార్.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము, రామచంద్రపురం, తూర్పుగోదావరిజిల్లా, ది 7-5-1976.

కడపలో మహావీర్ ప్రభుత్వ మ్యూజియం శంకుస్థాపన

(స్వకీయ విలేఖరి)

కడప, మే 17: స్థానిక ప్రకాశం పెంటి నరీ పార్కులో రు. లక్షతో నిర్మించే భగవాన్ మహావీర్ వస్తు ప్రదర్శనశాలకు ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా శంకుస్థాపన చేశారు.

ఈ మ్యూజియం నిర్మాణానికి స్థానిక జైనుల సంఘం రు. 50 వేలు విరాళంగా ఇచ్చింది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ జైన్ సంఘం చేస్తున్న కృషిని గవర్నరు ప్రశంసించారు.

'జైన సాంప్రదాయం రాజస్థాన్, గుజరాత్, మధ్య భారత్‌లోనేకాదు, దక్షిణాదిన కూడా ప్రచారంలో వుంది. మహావీరుని శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఇక్కడ ఈ మ్యూజియంను స్థాపించడం ముదావహమైన విషయం' అని ఆయన అన్నారు.

'ఈ మ్యూజియంలో భారతీయ సంస్కృతికి సంబంధించిన విలువయిన పురాతన శిల్పాలు, కళాఖండాలు, అపురూపమైన వస్తు విశేషాలతోపాటు దేశ చరిత్ర, ప్రజల అభివృద్ధికి సంబంధించిన వాటిని కూడా ప్రదర్శించాలని విజ్ఞప్తి చేశారు.

'రాయలసీమలో ఇటువంటి మ్యూజియంను ఏర్పాటు చెయ్యడం ఇదే ప్రప్రథమం' అని సభకు అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎల్. సంజీవరెడ్డి అన్నారు.

ఈ మ్యూజియంకు సంబంధించిన వివరాలను రిజిస్ట్రేషన్ ఆఫీసరు శ్రీ రామచంద్రమూర్తి వివరం చేశారు. శ్రీ రతన్‌చంద్ రంకా వందన సమర్పణ చేశారు.

ముస్లిం అనాథ బాలబాలికల ఆశ్రమం

స్థానిక ముస్లిం అనాథ బాల బాలికల ఆశ్రమం రెండవ భవనానికి గవర్నరు తమ సర్వటన సందర్భంగా శంకుస్థాపన చేశారు.

సభకు రాజ్యసభ సభ్యుడు శ్రీ మహమ్మద్ రహమతుల్లా అధ్యక్షత వహించారు.

అనాథ పిల్లలకు గవర్నరు కొత్తబట్టలు పంచిపెట్టారు.

సిద్ధవటం తాలూకా ఒంటిమిట్టలో శ్రీ కోదండ రామస్వామి ఆలయంవద్ద ఒక క్షేత్రానికి గవర్నరు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సత్రం నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం రు. 55 వేలు మంజూరు చేసింది.

సభకుదేవస్థానం చైర్మన్ శ్రీ కె.సుబ్బరామిరెడ్డి అధ్యక్షత వహించారు. సబ్ కలెక్టరు శ్రీ ఎ. కె.గోయల్ స్వాగతంచెప్పారు. దేవాదాయ ధర్మాదాయశాఖ డిప్యూటీ కమిషనరు శ్రీ పి. సీతారామయ్య గవర్నరుకు పుష్పమాలలు సమర్పించారు.

ఈ సందర్భంగా గవర్నరు దేవాలయంలో నిత్య పూజకోసం రు. 116 సమర్పించారు.

కడపలో తదితర జైన దేవాలయాలను సందర్శించి గవర్నరు కర్నూలు వెళ్లారు.

మంత్రి పర్యటనలు

హైదరాబాదు, మే 17: మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య 19 వ తేదీన సల్గాండ వెళ్తారు. అదేరోజు రాత్రి రాజధానికి తిరిగి వస్తారు.

20 వ తేదీన అదిలాబాదు జిల్లా సిర్పూర్ తాలూకా బైంస వెళ్తారు. మర్నాడు కడెం ప్రాజెక్టును దర్శించి రాజధానికి తిరిగివస్తారు.

భద్రాచలం, మే 17: ఇక్కడికి సుమారు 50 కిలో మీటర్ల దూరంలోవున్న వర రామచంద్రపురం గ్రామంలో గురువారంనాడు పిడుగుపాటుకు ముగ్గురు మరణించారనీ,ఏడు గురుగాయపడ్డారనీ యిప్పుడు తెలియవచ్చింది.

ఎలక్ట్రిక్ రైలు ప్రమాదాలు

న్యూఢిల్లీ, మే 17: బొంబాయి సబర్బన్ ఎలెక్ట్రిక్ రైల్వేలో యిటీవల సంభవించిన మూడు పెద్ద అగ్ని ప్రమాదాలు విద్యుదీకరణ చర్యల ఫలితం కాదని చెప్పటానికి వీలులేదని రైల్వేశాఖ సహాయ మంత్రి శ్రీ మహమ్మది షఫీ కురేషి రాజ్య సభలో వెల్లడించారు.

శ్రీ జగదీశ్ జోషి తదితరులు అడిగిన ప్రశ్నలకు సమాధాన మిస్తూ శ్రీ కురేషి, ఈ ప్రమాదాలు విద్యుదీకరణ చర్యల ఫలితమా అనే విషయంలో ప్రస్తుతం దర్యాప్తు జరుగుతున్నదని అన్నారు.

ఈ ప్రమాదాలు మాతుంగ, దాదర్ ప్రాంతాలతో సంభవించాయనీ, రోజూ వందలక్షల మందికి పైగా ప్రయాణంచేసే సబర్బన్ రైళ్లలో ఈ ప్రమాదాలు సంభవించటం ప్రజలను కొంత మేరకు భయభ్రాంతులను చేసిందనీ ఆయన అన్నారు. అయితే యిలాంటి ప్రమాదాలు తిరిగిసంభవించకుండా రైల్వేలు జరిపిన తనిఖీలవల్లా తీసుకున్నచర్యలవల్లా ప్రజలలో విశ్వాసంపునరుద్ధరించబడిందనిఆయన వెల్లడించారు.

సహకారసంఘాల నిధుల దుర్వినియోగంపై చర్యలకు జిల్లాస్థాయి ఉన్నతాధికార సంఘం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, మే 16: సహకార సంస్థలలో ఇరిగిన నిధుల దుర్వినియోగంపై కోర్టులలో చార్జి షీటులు దాఖలు చేయడానికి, మొత్తాలను సత్వరం తిరిగి వసూలు చేయడానికి కలెక్టరు అధ్యక్షులుగాను, పోలీసు సూపరింటెండెంటు, జిల్లా సహకార అధికారి, డివిజనల్ సహకార అధికారులు సభ్యులుగాను జిల్లా స్థాయి సంఘాలు వెస్టింటనేర్పరుస్తారని సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు సహకారశాఖ జిల్లా అధికారుల సమావేశంలో చెప్పారు.

విశాఖపట్నం సూపర్ బజారు వివరాలు ప్రస్తావిస్తూ సమర్థక సంఘం ప్రతి నెల విశాఖపట్నం సూపరు బజారుకు విషయం సమీక్షించాలన్నారు. నిధుల దుర్వినియోగం, లెక్కల నిర్వహణ, వగైరా వ్యవహారాలు తనిఖీ చేస్తూ ఉండాలన్నారు.

దుర్వినియోగం కేసులలో మొత్తాలు తిరిగి వసూలుకు డిపార్టుమెంటు అధికారులు సివిల్ చర్యలు తీసుకోవడం పూర్తి అయే విధంగా చూడాలని, పోలీసులు దర్యాప్తు పూర్తిచేసి చార్జిషీటు దాఖలు చేసేటట్లు చూచే విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపవలసిందిగా జిల్లా కలెక్టరును ఆయన కోరారు.

మహిళలకు, వెనుకబడిన వర్గాలవారికి ఒక సహకార ఆర్థిక సహాయ సంస్థ వెనుకబడిన కులాల సర్వేను సహకార సంస్థ ఒకటి ప్రస్తుతం రెండు ఆర్థిక సహాయ సంస్థలు పనిచేస్తున్నాయి. ఇవి జిల్లా స్థాయిలో పనిచేస్తున్నాయి. ఆర్థిక సహాయం అందచేయడంకోసం అన్ని ప్రాథమిక సంఘాలను వీటికి అనుబంధపరచే విషయం పరిశీలించవలసి ఉన్నదన్నారు. దిక్కులేని విధవలకు, వదలివేసిన భార్యలకు బలహీనవర్గాల వారికి మరి కొన్ని సంఘాల ప్రారంభించే సౌకర్యం పరిశీలించవలసి ఉందన్నారు.

1972 నుండి 1975 వరకు పది లక్షల రూపాయలు మంజూరుచేసి 60 సంఘాలకు వాటాల పెట్టుబడి ధనంగాను, వర్కింగు పెట్టుబడి ధనంగా ఋణంగా యిచ్చారన్నారు.

జిల్లా కలెక్టరు, జిల్లా సహకార అధికారి, డివిజనల్ సహకార అధికారి, విశాఖపట్నం సూపర్ బజారు మేనేజింగు డైరెక్టరు అనకాపల్లి గ్రామీణ విద్యుదీకరణ సహకార సంఘం మేనేజింగు డైరెక్టరు తదితర సహకార అధికారులు సమావేశానికి హాజరయారు.

భూదాన రజతోత్సవసమితిచే సర్వమత శిబిరాలనిర్వహణ

నాగపూరు, మే 17: భిన్నమతాల వారయినను, సంఘ సేవకులను సమీకరించేందుకు మత ప్రాధాన్యం గల చోట్ల శిబిరాలు, సమావేశాలు, భోజనాలు ఏర్పాటు చేయాలని భూదాన రజతోత్సవ సంఘం నిర్ణయించింది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటించిన జాతీయ కార్యక్రమాల అమలులో అన్ని మతాల వారి సహాయం సేకరించడమే దీని ఉద్దేశమని ఈ సంఘం కన్వీనరు కుమారి నిర్మలా దేశపాండే నిన్న ఇక్కడ ఒక పత్రికా సమావేశంలో వెల్లడించారు.

వ్యవసాయ కూలీల వేతనాల అమలు

ప్రభుత్వానికి సూచన

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాదు, మే 17: వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు అమలుచేసే బాధ్యత గ్రామాభివృద్ధి అధికారులకు అప్పగించాలని ఇటీవల కలెక్టర్ల సమావేశం తీర్మానించి వేయడంవల్ల ఆంధ్రప్రదేశ్ గ్రామాభివృద్ధి అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.అనంతరాములు హర్షం వ్యక్తపరిచారు.

ఇందుకోసం సమితి స్థాయిలో సాంఘిక సంక్షేమాధికారుల నేతృత్వంలో కమిటీలను నియమించి వాటికి గ్రామాభివృద్ధి అధికారులు కార్యదర్శులుగా వ్యవహరించాలని, వారికి విస్తృతరూప కార్యక్రమం సమాన వేతనాలు యివ్వాలని శ్రీ అనంతరాములు ఒక పత్రికా ప్రకటనలో కోరారు.

కుటుంబనియంత్రణపై ఇంటింటికీ ప్రచారం

హైదరాబాదు, మే 17: జంట నగరాలలోని 300 మురికివాడలలో ఇంటింటికీ వెళ్ళి కుటుంబ నియంత్రణ అవసరాన్ని నచ్చజెప్పి, మందులు సలహాలను అందజేయాలని కుటుంబ నియంత్రణ అధికారులు ఆలోచిస్తున్నారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని విస్తృతంగా అమలుపరచేందుకుగాను నగర పాలక సంస్థ, ఇతర సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు.

అధికారులు ఈ మురికివాడలలో ఒక్కొక్క ఇంటికీవెళ్ళి, నిరోధ్‌లను పంచిపెడతారు. సలహా సంప్రదింపులను అందజేస్తారు. కుటుంబ నియంత్రణ గురించి జనానికి నచ్చచెప్పడానికి గానూ వార్డులవారీగా ఆరోగ్య సంఘాలను ఏర్పాటు చేస్తున్నారు.

కుటుంబ నియంత్రణను పాటించవలసిన వారు జంట నగరాలలో 3 లక్షల 14 వేల మంది వున్నట్లు ఇటీవల జరిగిన సర్వేలో తేలింది.

యూసఫ్‌గూడా పోలీస్ లైన్స్ ప్రాంతంలో ఇటీవల 100 వేసెక్టమీ ఆపరేషన్లు నిర్వహించబడినాయి. సి.ఆర్.పి. లైన్స్ ప్రాంతంలో 300 మంది కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకున్నారు.

కొలిమి నూనెల వాడకంలో 120 కోట్ల పొదుపుకు సూచనలు

న్యూఢిల్లీ, మే 17: పారిశ్రామికసంస్థలు కొలిమినూనె వాడకం 20 శాతం తగ్గించి, రు. 120 కోట్లు పొదుపు చేయవచ్చునని ఈ విషయం పరిశీలించిన ఉన్నతస్థాయి సాంకేతిక బృందం అభిప్రాయపడింది. ఇంధనం వాడకాన్ని సమర్థవంతం చేయడం ద్వారా, ఉత్పత్తి సామర్థ్యం దెబ్బతినకుండానే దీనిని సాధించవచ్చునని ఈ బృందం తెలియచేసింది.

కొలిమినూనె దిగుమతులు బాగా పెరిగి విదేశీద్రవ్యం బాగా ఖర్చు అవుతున్నదృష్ట్యా దీని వాడకంలో పొదుపు సాధించే విషయం పరిశీలించేందుకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, జాతీయ ఉత్పత్తుల మండలి, సాంకేతికాభివృద్ధి డైరెక్టరేట్ జనరల్ కలిసి ఈ ఉన్నతాధికారస్థాయిబృందాన్ని 1974లో ఏర్పాటు చేశారు. కొలిమినూనెల వాడకం పొదుపు చేసే పద్ధతులను రూపొందించమని ఈ సంఘాన్ని కోరారు.

ఈ సంఘం 309 పారిశ్రామిక సంస్థలను పరిశీలించింది. వీటిలో యేటా 11,50,000 టన్నుల కొలిమినూనె ఖర్చు అవుతుంది. ఇందులో తాము సూచించిన పద్ధతులు అనుసరించి 2,00,000 టన్నులు పొదుపు చేయవచ్చునని వారు సూచించారు.

ఇదివరకు ఇంధనం పొదుపును గురించి అంతగా పట్టించుకోడం జరగ లేదు. అయితే కొలిమినూనెల ధర బాగా పెరిగినందున ఈ విషయాన్ని ఏమాత్రం అశ్రద్ధ చేయకూడదనిపించింది. దేశంలో ఈ ఇంధనం కంటె ఉత్పత్తి అవుతున్నా, అది చాలక యేటారు. 140 కోట్ల సరుకు దిగుమతి చేసుకుంటున్నాం.

ఈ పరిస్థితిలో 1974 లో ఈ సంఘం నియమించబడింది. ప్రథమ దశలో దీనికి సంబంధించిన సాంకేతిక ప్రవీణుల బృందం కలకత్తా, బొంబాయి, కోయంబత్తూరులలో 150 పారిశ్రామిక సంస్థలను పరిశీలించి వాటిలో లక్ష టన్నుల కొలిమినూనె పొదుపు చేయవచ్చునని కనుగొన్నది. ఈ బృందంలో 24 మంది ఇంజనీర్లున్నారు.

రెండవదశలో మదరాసు, కోచ్చిన్, అహమ్మదాబాదు, బరోడా, ఢిల్లీ, పంజాబ్, హరియానాలలో 159 పారిశ్రామిక సంస్థలను చూచి, వీటిలో మరో లక్ష టన్నుల ఇంధనం పొదుపుకు కొన్ని సూచనలు చేశారు. వీరి సిఫార్సులు ఈ సంస్థలలో స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక ప్రాతిపదికన ఇంధనం పొదుపు సాధించేందుకు తీసుకోదగు చర్యలకు సంబంధించినవి. ఇవి ఇప్పుడు వాటి యాజమాన్యాల పరిశీలనలో ఉన్నాయి.

ఈ కార్యక్రమాలలో కొన్ని అమలుకూడా అయినాయి. పారిశ్రామికులు పెట్టుబడిని ఆదా చేయించేందుకు సిక్కిం సిద్ధంగా ఉంది. కేంద్రం ఈ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతంగా ప్రకటించేందుకు సంబంధించే ప్రాధాన్యతను వారు పరిగణిస్తారని ఆయన అన్నారు.

బీరూట్‌లో తిరిగి తూర్పు పశ్చిమ భాగాల మధ్య భీషణ పోరాటం

బీరూట్, మే 17: బీరూట్‌లో మిగిలిన పడమర, తూర్పు భాగాల మధ్య భయంకరమైన పద్ధతిలో ఫిరంగి యుద్ధం జరిగింది. 13 నెలలుగా సాగుతున్న పౌర యుద్ధంలో ఇప్పటివరకు కనీసం 20,000 మంది మరణించి ఉంటారని అంచనా. బీరూట్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆరు ఫిరంగి గుళ్ళు పడ్డాయి కాని, ఎవరూ గాయపడలేదు.

బీరూట్ నగరంలో ముస్లింలు అధికంగా ఉండే పడమటి భాగంలో ఒక సినిమా హాలు ముందు రెండు ఫిరంగి గుళ్ళు ప్రేలాయి. మొదటిది ప్రేలగానే సినిమా చూస్తున్న వారందరూ బిలబిలా వీధిలోకి పరుగెత్తారు. ఆ వెంటనే వారిమధ్య రెండవ గుండు పడి పడింది. ఈ సంఘటనలో కనీసం 50 మంది గాయపడటమో, మరణించడమో జరిగి ఉంటుందని చూచినవారు తెలియచేశారు.

సిక్కింలో సాంఘిక ఆర్థిక విప్లవం: శ్రీ దోర్జీ వివరణ

గాంగ్టక్, మే 17: భారత్‌లో సిక్కిం విలీనం అయిన అనంతరం, అంతకుముందు ఏళ్ల తరబడి వెనుకబడిన ఈ రాష్ట్రంలో సాంఘిక ఆర్థిక విప్లవం ప్రారంభమై, అభివృద్ధి గోచరిస్తోంది అని సిక్కిం ముఖ్యమంత్రి శ్రీ భాజీ తెండుప్ దోర్జీ అన్నారు. భారత దేశంలో రాష్ట్రం పెరాదా సంపాదించిన ప్రథమ వార్షికోత్సవాన్ని సిక్కిం నిన్న జరుపుకుంటోంది.

కేంద్రం నుంచి విరివిగా అందే సహాయంతో, సత్వరాభివృద్ధిని సాధించి దేశంలో "ఆదర్శ రాష్ట్రం"గా సిక్కిం రూపొందగలదన్న విశ్వాసాన్ని శ్రీ దోర్జీ వెల్లడించారు.

ఒక్క సంవత్సరంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రంలో ప్రారంభించారు. భూములు లేని వారికి అడవి భూముల పంపకం, బ్లాకు స్థాయిలో సహకార సంఘాలు ప్రారంభించడంద్వారా సహకారోద్యమాన్ని పటిష్టం చేయడం, ఆహార ధాన్యాలు తదితర నిత్యావసర వస్తువులను సరసమైన ధరలకు సరఫరా చేయడం, కోటి రూపాయల ఖర్చులో రైతుల అభివృద్ధి సంస్థ ఏర్పాటు, గ్రామీణప్రాంతాల విద్యుదీకరణ, త్రాగు నీటి సౌకర్యాలకల్పన, రోడ్లు, వంతెనల నిర్మాణం, వ్యవసాయ పరిశోధనా సంస్థ ఏర్పాటు, కుటుంబ నియంత్రణ అమలు, జూనియర్ పాఠశాల స్థాయి వరకు ఉచిత విద్యాబోధన లాంటివి ఈ కార్యక్రమాలలో కొన్ని అన్నారాయన.

పారిశ్రామికుల పెట్టుబడిని ఆహ్వానించేందుకు సిక్కిం సిద్ధంగా ఉంది. కేంద్రం ఈ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతంగా ప్రకటించేందుకు సంబంధించే ప్రాధాన్యతను వారు పరిగణిస్తారని వినియోగించు కోవచ్చునని ఆయన అన్నారు.

సిక్కింలో మొదటి భారీ పరిశ్రమలు అయిన కాగితం, కాగితపు గుజ్జు కర్మాగారాల త్వరలో ఉత్పత్తి ప్రారంభించాలి. దీనితో దేశంలో కండెన్సర్ ట్యూబులు, కార్బన్ కాగితం తయారు చేసే మొదటి రాష్ట్రం ఇదే అవుతుంది. ఎల్లప్పుడూ మారకం ఇందువల్ల కలిసి వస్తుందని శ్రీ దోర్జీ చెప్పారు.

సిక్కింలో యాత్రికులకు ఎన్నో యాత్రా స్థలాలున్నాయి. యాత్రికుల పాకర్పాటు చేయడం ఒక బృహత్పథకాలకు సిద్ధం చేస్తున్నాం.

పాత కాలపు చోగ్యాల్ పాలన అంతమైనప్పటికీ, ప్రజాస్వామ్య పద్ధతికి అనుగుణంగా తీర్చి దిద్దడం, ప్రభుత్వోద్యోగులు తమ పరిస్థితులు మెరుగు పరచడం జరుగుతుందని శ్రీ దోర్జీ చెప్పారు. జాతీయ జీవన స్రవంతిలో కలవాలన్న ప్రజల నిర్ణయాన్ని సారం, వారి ఆశలు, ఆకాంక్షలు, తీర్చేందుకు ఇదంతా జరుగుతోందన్నారాయన.

పాస్ఫేట్ ఎరువుల వాడకం పెరిగితే ఉత్పత్తి పెంపు

న్యూఢిల్లీ, మే 17: దేశంలో ఫాస్ఫేట్ ఎరువుల వాడకం పెరిగితే వాటి ఉత్పత్తికూడా పెరుగుతుందని రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి శ్రీ పి. సి. సేతీ నేడు రాజ్యసభలో చెప్పారు.

శ్రీ ఆర్. నరసింహారెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ, యిటీవల ఎరువుల ధరలు పెద్దగా అగ్గి వంటివని, అందుచేత వచ్చే మూడు మాసాలలో ఫాస్ఫేట్ ఎరువుల వాడకం పెరుగుతుందేమోనని ప్రభుత్వం చూస్తోందని శ్రీ సేతీ చెప్పారు. 1975—76కు ఫాస్ఫేట్ ఎరువుల ఉత్పత్తిని 3 లక్షల టన్నులకు తగ్గించామని, మార్కెట్‌లో ఎరువుల అమ్మకం మందంగా వుందని ఆయన చెప్పారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు:

సెక్రటరీ	సుదర్శన్ 35, అంజలి
నాపేరే భగవాన్	సంగం, కమల్, సంగీత్
దొరలు దొంగలు	శాంతి, రాజేశ్వర్, రీగల్
ఆరాధన	సుదర్శన్ 70, అలంకార్
ప్రేమబంధం	శ్రీనివాస, సెలెక్ట్
ఇద్దరూ ఇద్దరే	విజయలక్ష్మి
మనుషులంతా ఒక్కటే	బసంత్
బాలభారతము	చిత్రాణి
శాంతినివాసం	ప్రభాత్
అంతులేని కథ	దీపక్
పాడి పంటలు	అప్సర, సాగర్
స్వర్గం నరకం	శారద
ముత్యాల ముగ్గు	జగత్
లవకుశ	పారడైజ్
మల్లీశ్వరి	మీరా
సొగ్గాడు	బాలాజి, అమర్

హిందీ:

జ్వాలా	లత, శామ్, సుధ, అజంతా
కభీ కభీ	చిత్రాంతి, డ్రీంలాండ్
కాళీచరణ్	నవరంగ్, శోభన
అంధేరా	తాజ నవాల్, శాయి
బిదాయి	అల్కా, మనోహర్
సన్యాసి	సత్య
హమ్‌జోలి	మినర్వా
తీస్రీ మంజిల్	ప్రకాష్
ధర్మాత్మ	రాహత్‌మహల్
షోలే	రామకృష్ణ 70
శంకర్ శంభు	అశోక్
ఉజాలా	పాలస్
భావ్ దోస్త్	దిల్‌షాద్, ప్రకాశ్
సచ్చా జూటా	ఆశా
నన్‌సే బడా రూపయ్యా	జమ్రుద్
పత్తర్ అవుర్ పాయల్	కల్పన
తపస్య	రాయల్
గీత్‌గాత చల్	రామకృష్ణ 35
బేనామ్	వోబుల్

ఉంగ్లీషు

కోల్డ్ స్పైట్	వెంకటేశ
ది ఒడెస్సా ఫైల్	నటరాజ
ఫ్రెంజీ	ప్లాజా
పారిస్ ఐ లవ్ యూ	టివోలి
ది టవరింగ్ ఇన్ ఫెర్నో	స్కైలైన్
డైమండ్ టీప్స్	లైట్‌హౌస్

బెంగాలి:

కోరస్	లిబర్టీ

తెలుగు:

రాజమకుటం	మీరా
చిలకామణి	సుదర్శన్—35
సిరిసంపదలు	సుదర్శన్—70
నిండుసంసారం	కల్పన
జయభేరి	సంగం
మాయాబజార్	కమల్, విజయలక్ష్మి
కంచుకోట	శాంతి
అభిమానం	బాలాజీ
అంతా మనమంచికే	రహత్‌మహల్
కాంభోజరాజు కథ	వోబుల్
నాది ఆడజన్మే	రాజేశ్వర్
ఆజన్మ బ్రహ్మచారి	శోభన
గుళేబకావళికథ	అప్సరా
మనుషులు మారాలి	సాగర్
హంతకులు—దేవాంతకులు	ప్రభాత్
బొమ్మా—బొరుసా	పారడైజ్
మంచి మనిషి	దీపక్

హిందీ:

దిల్‌తేరా దివానా	జమ్రుద్
మస్తానా	నవరంగ్
మమతా	అశోక్
మదర్ ఇండియా	స్కైలైన్
దోహార్	బసంత్
నజరానా	శ్రీనివాస—35
యాకీన్	అల్కా
దిల్ ఏక్ మందిర్	ప్రకాశ్
హరహర మహాదేవ్	దిల్‌షాద్
విక్టోరియా 203	విక్రాంతి
మేరే హమ్‌దమ్ మేరేదోస్త్	నటరాజ
అమన్	అజంతా
వెల్‌డన్ రహూంగీ	తాజమహల్
గాయ్ అవుర్ గోరి	పాలస్

ఇంగ్లీషు

స్టంట్ మాన్	సంగీత్
గోలియత్ అండ్ ది డ్రాగన్	లత
అగ్గి బరాటా	వెంకటేశ
గుండమ్మకథ	నుష్రా
చెంచులక్ష్మి	అంజలి

ఖాదీగ్రామోద్యోగపరిశ్రమలకు సహాయం: భావే ఆశాభావం

నాగపూర్, మే 17: ఖాదీ గ్రామోద్యోగ పరిశ్రమల అభివృద్ధికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సాధ్యమైన సహాయమంతా చేస్తారనే ఆశాభావాన్ని ఆచార్య వినోబాభావే వెల్లడించారు.

నిరుద్యోగ సమస్యను, ప్రజల ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు ఖాదీ గ్రామోద్యోగ పరిశ్రమల అభివృద్ధి ముఖ్యమనే విషయాన్ని ప్రభుత్వం యిప్పుడు ఎక్కువగా గ్రహిస్తోందని, తథు లేదా మహాత్మాగాంధి అభిప్రాయాలను గౌరవించేందుకు మాత్రమే ప్రభుత్వము ఖాదీ గ్రామోద్యోగ పరిశ్రమలకు సహాయం చేస్తోందనుకోవడం పొరపాటని ఆయన అన్నారు.

ఖాదీ గ్రామోద్యోగ పరిశ్రమల సంఘ

దొంగ సరిఫికేట్లతో హిందీ టీచర్ల ఉద్యోగాలు

న్యూఢిల్లీ, మే 17 : దొంగసర్టిఫికేట్లతో చాలామంది ఆంధ్రప్రదేశ్‌లో హిందీ టీచర్ల ఉద్యోగాలు సంపాదించారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు నిన్న యిక్కడ చెప్పారు.

హిందీ సాహిత్య సమ్మేళన్‌వారు జరిపిన పత్రాల సభలో మాట్లాడుతూ, యీ దొంగ సర్టిఫికేట్లు హిందీ వ్యాప్తికి, జాతీయ సమైక్యతకు హానికరమనులని ఆయన అన్నారు.

ఉత్తర భారత్‌లోని చాలా సంస్థలు యీ దొంగ సర్టిఫికేట్లు జారీ చేస్తున్నాయని, యీ పద్ధతిని హిందీ సాహిత్య సమ్మేళన్, యితర సంస్థలు నిర్మూలించాలని మంత్రి కోరారు.

రాష్ట్రపతి ఫోటోల ప్రదర్శన

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఫోటోల ప్రదర్శన త్వరలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబడుతుందని, యింది రాష్ట్రపతి కృషి చేసిన జాతీయ సమైక్యతను పెంపొందిస్తుందని మంత్రి శ్రీ కృష్ణారావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టుపై ఒలింపిక్స్ హాకీ జట్టు విజయం

జలంధర్, మే 17: ఇక్కడ జరిగిన ఫ్రెండ్లీ హాకీ పోటీలో మాంట్రియల్‌లో పాల్గొనే భారత హాకీ జట్టు, రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టుపై 2—0 గోల్స్‌తో విజయం సాధించింది.

ఒలింపిక్స్ జట్టులోని అజిత్‌సింగ్, హర్బజన్ సింగ్ చెరి ఒక గోలు చేశారు.

నల్గొండ జిల్లా బ్లాకు స్థాయి యువజన సంఘాలు

హైదరాబాదు, మే 17: నల్గొండజిల్లా యువజన కాంగ్రెస్ సంఘాల జాబితాను రాష్ట్ర యువజన కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ కొమ్మినేని శేషగిరిరావు విడుదల చేశారు. వాటి వివరం ఇలా ఉంది:

కోదాడబ్లాకు: శ్రీ పొంబిరెడ్డి అధ్యక్షుడు, శ్రీ శెట్టిగాంధి, శ్రీ కొల్లు శత్రుఘ్నుడు, శ్రీమతి పంతులూరి పద్మ ఉపాధ్యక్షులు, శ్రీ టి. బ్రహ్మానంద, శ్రీ కొడారి వెంకటయ్య, శ్రీ పుల్లి సాంబదులు కార్యదర్శులు.

మోతుకూరు బ్లాకు: శ్రీ కె. నరసింహారెడ్డి అధ్యక్షుడు, శ్రీయుతులు పంజాల యాదగిరి, కడిగాల ముత్యాలు, సి. రామచంద్రయ్య ఉపాధ్యక్షులు, శ్రీ కె. యాదగిరి రెడ్డి, శ్రీ ఆర్. బాయమ్మ కార్యదర్శులు. శ్రీ ఎం. నరసింహారావు సహాయ కార్యదర్శి.

మునుగోడు బ్లాకు : శ్రీ ఎం. వెంకన్న అధ్యక్షుడు, శ్రీయుతులు గోవర్ధనాచారి, కిష్టారెడ్డి ఉపాధ్యక్షులు, శ్రీ వి. గోవర్ధనాచారి, శ్రీ నరసింహారావు కార్యదర్శులు, శ్రీ ఎం. ప్రేంచంద్రరెడ్డి కోశాధికారి.

భోన్‌గిరి పట్టణ యువజన సంఘం : శ్రీ పి. సత్యనారాయణ అధ్యక్షుడు, శ్రీ ఒక దుల్లా, శ్రీ ఎ. వీరకుమార్ ఉపాధ్యక్షులు, శ్రీ ఎస్. యాదగిరి ప్రధాన కార్యదర్శి, శ్రీ ఆర్. నరసింహ కార్యదర్శి.

నల్గొండ పట్టణ యువజన కాంగ్రెస్. శ్రీ జి.హరిలాల్ అధ్యక్షుడు. శ్రీ కె.లింగయ్య, శ్రీ నుహమ్మద్ తియాఖత్ ఖాన్ ఉపాధ్యక్షులు, శ్రీ దామోదర్ రెడ్డి, శ్రీ యేమూరి ధ్రువకుమార్ కార్యదర్శులు, శ్రీ కె. మల్లేశం సంఘటనా కార్యదర్శి.

భోనగిరి నమితి: శ్రీ డి. బుచ్చయ్య అధ్యక్షుడు, శ్రీ సి. శ్రీనివాసరెడ్డి, శ్రీ ఆర్. వీరయ్య ఉపాధ్యక్షులు, శ్రీ కృష్ణ కార్యదర్శి, శ్రీ వి. నాగేశ్ సహకార్యదర్శి.

తుంగతుర్తి: శ్రీ మంగి దామోదరరెడ్డి అధ్యక్షుడు, శ్రీ వీరబోయిన బిక్షం, శ్రీ బి. మల్లయ్య ఉపాధ్యక్షులు, శ్రీ ఎం. వెంకటేశ్వరరావు, శ్రీ కిడుసరి రవీంద్ర, శ్రీ పి. రామచంద్రయ్య కార్యదర్శులు.

చింతపల్లి: శ్రీ ముత్యాలు అధ్యక్షుడు, శ్రీ యాదగిరిరావు, శ్రీ టి. రాంరెడ్డి, శ్రీ ఆర్. భాస్కరరావు ఉపాధ్యక్షులు, శ్రీ ఎ. లక్ష్మీనారాయణరెడ్డి, శ్రీ జి. రాములు, శ్రీ వి. శేఖర్ కార్యదర్శులు, శ్రీ ఎల్. సత్యనారాయణరెడ్డి సంఘటనా కార్యదర్శి, శ్రీ వి. మహాత్మారావు కోశాధికారి.

దేవరకొండ: శ్రీ డి. కృష్ణారెడ్డి అధ్యక్షుడు, శ్రీ బి. వెంకటయ్య, శ్రీ జి. రాములు, శ్రీ వెంకటవత్ పాండు ఉపాధ్యక్షులు, శ్రీ కె. ఆంజయ్య, శ్రీ వై. కిషన్ రెడ్డి, శ్రీ ఎం. దేవేందర్‌రావు కార్యదర్శులు, శ్రీ ఎం. ఎ. సామి సంఘటనా కార్యదర్శి, శ్రీ వాసానారాయణ కోశాధికారి.

రామన్నపేట: శ్రీ బి. రాఘవరెడ్డి అధ్యక్షుడు, శ్రీ వై. రాములు, శ్రీ కె. వాసుదేవ్, శ్రీ ఎస్. లక్ష్మీ నరసయ్య ఉపాధ్యక్షులు, శ్రీ జి. మల్లారెడ్డి, శ్రీ టి. బాలరాజు గౌడ్, శ్రీ ఆర్. బిక్షపతి కార్యదర్శులు, శ్రీ జి. కృష్ణమూర్తి కోశాధికారి.

నల్గొండ: శ్రీ జి. చంద్రారెడ్డి అధ్యక్షుడు. శ్రీ సలాప్, శ్రీమతి కమలమ్మ ఉపాధ్యక్షులు, శ్రీ కె. నరసింహ, శ్రీ ఆర్. శేఖర్ రెడ్డి కార్యదర్శులు.

ఆలేర్: శ్రీ బాల్‌రెడ్డి అధ్యక్షుడు శ్రీ బి. ఆంజనేయులు, కుమారి ఎస్. టి. లక్ష్మి ఉపాధ్యక్షులు, శ్రీ భుజంగరావు, శ్రీ ఎం. యాదగిరి, శ్రీ ఇటికల స్వామి కార్యదర్శులు.

మిర్యాలగూడా: శ్రీ టి. మధుసూదనరెడ్డి అధ్యక్షుడు, శ్రీమతి పి. వజ్రమ్మ, శ్రీ వెలిశాల వాణి ప్రసాద్, శ్రీ రాగ్య నాయక్, ఉపాధ్యక్షులు, శ్రీనుహమ్మద్ కాశిం, శ్రీ కె. ఎస్. ప్రసాద్, శ్రీ ఎరుగు చంద్రయ్య కార్యదర్శులు, శ్రీ జి. అనంతరెడ్డి కోశాధికారి.

యువజన కాంగ్రెసు కార్యక్రమాలు

హైదరాబాదు, మే 17 : ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ వివిధ కార్యక్రమాల అమలుకు ఈ క్రిందివారిని నియమించినట్లు అధ్యక్షుడు శ్రీ కొమ్మినేని శేషగిరిరావు తెలియజేస్తున్నారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ పి. హెచ్. వంకటేశ్వరరావు నాయకత్వంలో ఈ క్రింది కార్యక్రమాలు అమలు జరుగుతాయి. విద్యార్థులకు సహకరించడం, పట్టణాలను నిర్మాణాలు చెయ్యడం, శిక్షణ కేంద్రాలను నిర్వహించడం, వరకట్నవ్యతిరేక ప్రచారం చెయ్యడం, వయోజన విద్య, స్వయం ఉపాధి పథకాల పర్యవేక్షణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ బి. ఎల్. సాయలు, కార్యక్రమాల నిర్వహణలో సాయపడతారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రాజేంద్రప్రసాద్ నాయకత్వంలో ఈ కార్యక్రమాలు నిర్వహింపబడతాయి. వ్యవస్థాపనకు సంబంధించిన కార్యకలాపాలు, గ్రామీణ యువజనులు, యువదళాలు, కుటుంబ నియంత్రణ, యువ డాక్టర్ల విభాగం, గుడిసెల పరిశుభ్రత, సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు. ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ ఎస్. సత్యనారాయణ యాదవ్ కార్యక్రమాల నిర్వహణలో తోడ్పడతారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావు ఆధ్వర్యంలో ఈ క్రింది కార్యక్రమాలు నిర్వహింపబడతాయి. కార్యాలయం—ఉత్తర ప్రత్యుత్తరాలు, సభ్యత్వప్రచారం, క్రీడా విభాగం,సాహిత్య—సాంస్కృతిక కార్యక్రమాలు, వెట్లు నాటకం మొదలైనవి. కార్యక్రమాల నిర్వహణలో ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ రవీంద్రబాబు తోడ్పడతారు.

రాయలసీమ ప్రాంతంలో కార్యక్రమాలకు ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ సి. ఎస్. విజయ శంకర్ ఆధ్వర్యం వహిస్తారు.

విద్యున్మండలి ఉద్యోగుల సంఘం విద్యుత్‌సౌధ బ్రాంచి

హైదరాబాదు, మే 17: విద్యున్మండలి తెలంగాణా ఉద్యోగుల సంఘం 'విద్యుత్ సౌధ' బ్రాంచి ఈ క్రింది కార్యవర్గాలు ఎన్నుకోబడింది. అధ్యక్షుడు శ్రీ డి. మోతిరామ్, ఉపాధ్యక్షులు శ్రీయుతులు పి. వి. సుబ్రహ్మణ్యం, డి. నారాయణరావు, కార్యదర్శి శ్రీ ఎ. గట్టయ్య, సహాయ కార్యదర్శి శ్రీయశ్వంతరావ్ రావ్‌నాపే, ఆర్గనైజింగ్ కార్యదర్శి మహమ్మద్ ముజతబా షరీఫ్, ప్రచార కార్యదర్శి శ్రీ బి. ప్రకాష్, కోశాధికారి శ్రీ జి. నాగేశ్వరరావు, శ్రీయుతులు పి. ఎస్. పద్మనాభం, పి. సాంబయ్య, కె. చక్రపాణి రెడ్డి, కె. సూర్యనారాయణరావు, శివరాజ్ హబీబ్ అలీ, సి. రామేశ్వరరెడ్డి, శ్రీమతి సవరత్నమణి సభ్యులుగా ఎన్నికయ్యారు.

జాతీయ కుస్తీ పోటీలలో సత్‌పాల్‌కు రాష్ట్రపతి బంగారు పతకం

న్యూఢిల్లీ, మే 17: ఇక్కడ జరిగిన జాతీయ కుస్తీ పోటీలో ఢిల్లీకి చెందిన రుస్తుమ్—ఇ—హింద్ సత్పాల్‌కు రాష్ట్రపతి బంగారు పతకం లభించింది.

విరుటి భారత కేసరి విజయకుమార్ [పంజాబ్]పై 2 పాయింట్ల ఆధిక్యతతో విజయం సాధించాడు.

ఈ పోటీలో రైల్వే జట్టు ప్రథమ స్థానం సాధించింది. హర్యానా ద్వితీయస్థానం పొందింది. ఆంధ్రభారత కేసరి జట్టు తృతీయ స్థానం సంపాదించింది.

డీలర్లు/స్టాకిస్టులు కావలెను

ప్రఖ్యాతి చెందిన మా ఎలెక్ట్రోడ్స్ బ్రాండ్ నకు

ఆంధ్రప్రదేశ్ యందలి ముఖ్య పట్టణము లన్నింటియందు కావలెను. ఈ పనిలో నైపుణ్యం మరియు ఆర్థిక సుస్థిరత కల వారు మాత్రమే పాత్రు లెంబరు: 1012, C/o ఆంధ్రపత్రిక, బషీర్ బాగ్, హైదరాబాద్—500029 కి దరఖాస్తు చేయగోరడమైనది.

ఢిల్లీ లాటరీలు

78 వ డ్రాకు సంబంధించి 14—5—76 తేదీన జరిగిన వారపు డ్రా ఫలితములు.

ప్రథమ బహుమతి : రు. 10,000 (తేక దానికి బదులు మోటార్‌సైకిల్ & రిఫ్రిజిరేటర్)— హెచ్ 149173

ద్వితీయ బహుమతి: (6) ఒక్కొక్కటి రు. 500 లు చొప్పున బి 190397 హెచ్ 175292 డి 231594 కె 233660 కె 194289 ఎల్ 262933

మూడవ బహుమతి: (60) రు. 50 వంతున ఒక్కొక్కటి.

జి. హెచ్. ఐ. జె. కె. మరియు ఎల్. సీరీస్‌లలో				
148827	157978	173880	266737	127909
142450	149283	241481	263493	150009

1976 మే 21 & 24 తేదీలలో మరొక రెండు డ్రాలు.

ఆఖరు డ్రా స్యారీ లాల్ భవన్ ఆడిటోరియం (గాంధి మెమోరియల్ హాల్), బహదూర్ షా జఫర్ మార్గ్, న్యూ ఢిల్లీ యందు జరుగును.

జాయింటు డైరెక్టర్ ఢిల్లీ లాటరీస్.

మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైద్రాబాద్

(సెంట్రల్ స్టేషనరీ సెక్షన్)

టెండరు నోటిఫికేషన్

నెం: 1/సి. ఎస్. ఎస్./76—77. తేది: 10—5—1976.

విషయము: టెండరు—యం. సి. హెచ్.— 1976—77వ సంవత్సరమునకు స్టేషనరీ మరియు సేవరు బటములు సప్లయి చేయుట.

31—3—1977వ తేదీతో అంతమగు కాలమునకు స్టేషనరీ సప్లయి చేయుటకు నమూనాలతో బాటు స్పెషల్ ఆఫీసర్, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు వారి పేరునామీకు సీలువేసిన టెండర్లు పంప కోరబడుచున్నవి. సీలువేసిన టెండర్లు ఈ దిగువ పంతకం దారునకు 14—6—1976వ తేదీ సాయంత్రం 3—00 గంటలకు చేరవలెను. అదే రోజున సాయంత్రం 3—30 గంటల తరువాత అసమయమునకు హాజరయ్యే టెండరు దారుల సమక్షంలో అడిషనల్ కమిషనరు లేక ఆయనచే అధికారము పొందిన ఇతర అధికారిచేగాని తెరువబడును.

టెండర్లుతోబాటు ధరావతు సొమ్ముగా గ్రూప్ 'ఏ' కొరకు రు. 1000, గ్రూప్ 'బి' కొరకు రు. 500, గ్రూప్ 'సి' కొరకు రు. 500 లకు విడివిడిగా లేక జాయంటుగా చలానను జతపరచవలెను. ధరావతు సొమ్ము స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదు (నగర బ్రాంచి) లో స్పెషల్ ఆఫీసర్, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు వారి పేరున "Personel Deposit Account of Non-Municipal Funds of the Municipal Corporation of Hyderabad" అను అక్కౌంటునకు చెల్లింపవలెను. గత సంవత్సరములోని ధరావతు సొమ్ములు ఏ కారణమునైనా ఈ కార్యాలయములో ఉన్నచో వస్తువుతో టెండరునకు సదరు ధరావతులు ఎట్టి సందర్భములలోను తిరిగిపెట్టకొనబడవు. ధరావతు సొమ్మును లాంఛనంగా బ్యాంకులో చెల్లింపవలెను. ఎట్టి పరిస్థితులలోను చెక్కులు, బ్యాంకు డ్రాఫ్టులు వగైరా అంగీకరింపబడవు. కాంట్రాక్టు సంతృప్తికరముగా పూర్తి అయ్యేంతవరకు విజయము పొందిన టెండరుదారుల ధరావత్తు సొమ్ము వాపసు ఇవ్వబడదు.

టెండరు షెడ్యూలు ఫారము మరియు టెండరు కొరకు చెల్లించిన ధరావతు సొమ్ము చలానను ఒకేసారి టెండరులలో జతపరచనిచో సదరు టెండర్లు అంగీకరింపబడవని ఆసక్తి గల టెండరు దారులు గమనింప గోరబడుచున్నారు. టెండరు దాఖలు చేయునప్పుడు టెండరుదారులు నమూనాలను సప్లయి చేయవలెను.

రేట్లు అక్షరములలోను మరియు అంకెలలోను తెలుపవలెను. అరేట్లు అక్షరములలో వ్రాయనిచో, టెండరు అసలు పరిశీలింపబడక పోవచ్చును. అవి టెండరు షెడ్యూలుతో తగిన విధముగా ఉండవలెను. లేనిచో అవి పరిశీలింపబడవు. రేట్లు తెలిపిన గ్రూపులను స్పష్టముగా చలానులో తెలుపవలెను.

అన్ని సేవరు బటములకు టెండరు దారులు సేవరు యొక్క తయారీ మిల్లు పేరును తెలియ జేయవలెను.

నిర్ణీతమైన ఫారములో 1975—76 వ సంవత్సరమునకు తగిన అధికారిచే జారీ చేయబడిన ఆదాయపు పన్ను వెరిఫికేషన్ సర్టిఫికేటు టెండరునకు జత పరచవలెను. అటువంటి సర్టిఫికేటు లేకుండా దాఖలు పరిచిన టెండర్లు నిరాకరింపబడగలవు.

ఎట్టి కారణము తెలుపకుండా ఏదైనా టెండరును పాక్షికముగా లేక పూర్తిగా అంగీకరించు లేక నిరాకరించు అధికారము ఇందుకు తగిన అధికారి రిజర్వుచేసుకొనియున్నారు.

టెండరు షెడ్యూలు ఫారములు (ఇతరులకు మార్చకూడనివి) మునిసిపల్ ట్రెజరీ సేల్ కౌంటర్, హెడ్ ఆఫీసు, దరుల్‌షిఫా నుండి 11—6—1976వ తేదీ వరకు పనిని దినములందైనా ఉదయం 11—00 నుండి సాయంత్రం 3—00 గంటల మధ్య పొందవచ్చును.

స్పెషల్ ఆఫీసర్.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radhakrishna, Phones 36992, 35867.

కావలెను

1.6.76 నుండి వెలువడుచున్న 'బాలవినోది' పత్రికకు బ్రాంచి మేనేజర్లుగా గాని, ఏజంట్లుగా గాని పని చేయుటకు సమర్థులైన వ్యక్తులు కావలెను. వివరాలకు: Sri Satyadev & Co., No 1-3-924, Kavadiguda, Hyderabad 3.

రాజస్థాన్ స్టేట్ లాటరీస్

14.5.76 తేదిన జరిగిన దినసరి డ్రా ఫలితాలు. 5 బహుమతులు ఒక్కొక్కటి రు. 500 లు.

ఏ—190577 బి—284409
సి—348580 డి—288639
ఇ—155758

ఇతర సీరీస్‌లలో ఇవే నెంబర్లపై ఒక్కొక్కటి రు. 50/లు వంతున 20 కన్సోలేషన్ బహుమతులు.

డైరెక్టర్, స్మాల్ సేవింగ్స్ & స్టేట్‌లాటరీస్, రాజస్థాన్, జైపూర్.

హైదరాబాద్ టెలిఫోన్స్

ఒంగోలునకు ఆలస్యములేని సర్వీసు

ఒంగోలునకు ఆలస్యములేని ట్రంకు సర్వీసు ప్రజల సౌకర్యార్థం 1976, మేనెల 17వ తేదీ 0000 గంటల నుండి ప్రారంభింప బడును. ఈ సర్వీసును పొందుటకు హైదరాబాదు లోని చందాదారులు 187 మరియు ఒంగోలు సందలి చందాదారులు 816 డయలు చేయవలెను

ఈ పిలుపులు అర్జంటు రేట్లు ప్రకారం చార్జి చేయబడును. పి. పి., ఎఫ్. టి. లేక ఎస్. ఎఫ్. టి. పిలుపులు అనుమతింప బడవు.

డివిజనల్ మేనేజర్ టెలిఫోన్స్, హైదరాబాదు.

"కోప్ ఫ్యాబ్రిక్స్"

చేనేతవస్త్రాల అమ్మకంపై 10%

ప్రత్యేకతగ్గింపు.

ది 17-5-76 నుండి ది 31-5-76 వరకు

(పెలవు రోజులు మినహా)

"కోప్ ఫ్యాబ్రిక్స్"

నాణ్యతకు, పక్కాకరంగులకు, సరసమైన ధరలకు ప్రఖ్యాతిగాంచినవి.

"కోప్ ఫ్యాబ్రిక్స్"

వస్త్ర విక్రయశాలకు దయచేసి విరివిగా కోప్ ఫ్యాబ్రిక్స్‌ను కొనండి!

(సం) జి. సూర్యం (బిజినెస్ మేనేజరు)

ఆంధ్ర చేనేతసహకారసంఘంలిమిటెడ్, విజయవాడ-3

వైద్య నిపుణులరాక!

చర్మవ్యాధులు, ఆస్త్మా, ఒళ్లు బలహీనతలకు నిపుణులు

మా ప్రధాన సిద్ధ వైద్యులు ఆర్. వి. రాజన్‌గారు

ఆర్. ఎం. పి. (ఇండి.) (ఎస్. ఎం. పి.) క్రింది కేంద్రములకు ప్రతి నెల వస్తున్నారు. తామర, బొల్లి, మచ్చలు, మేహమచ్చలు, నవమేహం, ఆస్మా, దగ్గు, రొమ్ము పడిశం, బలహీనత, ధాతు బలహీనత జీవితసుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకొనండి. కన్‌సల్టింగ్ ఫీజు రు. 5. స్వయంగా కలుసుకోలేనివారు వి. పి. పి. ద్వారా మందులు పొందవచ్చును.

సంప్రదించువేళలు : ఉ. 8.00 నుండి 12.00 & మ. 2.00 నుండి 4.00 వరకు

ప్రతి నెల		
19వ	తారీఖు	హైదరాబాద్. తాజుమహల్ హోటల్, అబిడ్ రోడ్డు,
21వ	"	రాజమండ్రి శాంతి నివాస్, మెయిన్ రోడ్డు.
22వ	"	తాడేపల్లిగూడెం శాంతినివాస్, రైల్వేస్టేషన్ ఎదుట.
23వ	"	విజయవాడ మోడరన్‌కేఫ్, సామాదంగం చౌక్
24వ	"	గుంటూరు ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్ రోడ్డు.
25వ	"	నెల్లూరు శ్రీ కోమల లాడ్జి, జె. జి. స్ట్రీట్.
26వ	"	తిరుపతి హోటల్ భీమాస్, రైల్వేస్టేషన్ దగ్గర.

KARTHIKEYA VAIDYASALAI
PALANI — 624 601. Tamilnadu.

మద్రాస్ పళయకాట్ కంపెని ప్రైవేట్ లిమిటెడ్
31, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-600 001.
బ్రాంచి, ఆంధ్ర ప్రదేశ్ వీధి, కలకత్తా-700 013

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానమును తెలుగులో నేర్చుకొనండి. వివరములకు ఇండియన్‌ఇన్‌స్టిట్యూట్‌ఆఫ్‌హోమియోపతీ (సెకండ్ ఫ్లోర్) 3/186, మౌంట్ రోడ్, మద్రాసు — 600002

ప్రకటన

వి. బి. పి. డిపాజిట్ స్కీము వారి 60 వ నెల డ్రా ఫలితాలు

1221,1490,0732,1849, 1876.

ఇట్లు: విజయవాడ బాట్లింగ్ కంపెనీ

జ్యోతిష్యము

రోజూ 12 నెలల అదృష్టం కార్డుపై మీ పేరు, తండ్రి పేరు, వందు పేరు, సుమారు వయస్సు, మీ అడ్రసుపంపితే వంశ తరతరాలుగా వస్తున్న కేరళ జ్యోతిషంతో వ్యాపారం, వృత్తి, ఉద్యోగ,ఆరోగ్యం,లాటరీ, ధన అదృష్ట పరిహారాలు నెలవారీగా వ్రాసి వి.పి. తోయబడును. రు. 2.40 ప్రత్యేక విభాత ఎం. శాస్త్రి, బి.ఏ., జ్యోతిష పండితులు, పార్వతీపురము, గుంటూరు—1 (ఎ.పి.)



ఆ రైతు "జల్లిగ్రా"

ఆకు ఎరువు వాడి ఇతర ఎరువులఖర్చులదాచేయి! టమేగాక అధిక దిగుబడిని కూడ పొందండు. ఎకరమునకు రు6.00లు ఖర్చుపెట్టండి. వాడి! 'జిల్లిగ్రా'లో పదునాల్గు రకముల పోషక పదార్థములు వున్నవి. డా.హెచ్.బి. టోకే అమెరికా (యు.ఎస్.ఎ.) గారిచే ఆమోదించబడినది. ఇండియాకు సోల్‌ఏజంట్ యస్.పి.యస్.గురునాథ్ 62-D, పోలీసిరోడ్, సికింద్రాబాద్-3.

సుస్వాగతము



శ్రీ సాలి వెంకట్రావు,

B.A.BEd., M. L. A. & చైర్మన్

ది కోఆపరేటివ్ సెంట్రలు బ్యాంకు,ఏలూరువారికి ఇండియన్ పారమ్ ఎడ్యుకేషనల్ ఫౌండేషను డెలిగేటుగా ఫిలిప్పైన్స్, జపాన్, హాంకాంగ్, తాయిలాండ్, మలేషియా, శ్రీలంక, కొరియా, ఈస్ట్ మరియు వెస్ట్ మొదలగు దేశములు, జయప్రదముగా పర్యటించి, స్వదేశమునకు విచ్చేయు సందర్భమున మా ప్రత్యేక అభినందనలు.

ఇట్లు,
జి. అశ్వత్థనారాయణ, బి. కామ్.,
బ్రాంచి మేనేజరు
ది కో ఆపరేటివ్ సెంట్రలు బ్యాంకులిమిటెడ్
బ్రాంచి : కొవ్వూరు,
మరియు మిత్రులు.

ప్రకాశమైన

బిల్ ఇండియా

కర్యాలయం: ఇండస్ట్రియల్ రిసెర్చికార్పొరేషన్ మదరాసు-600 041 బంగళూరు-560 009

ADWAVE/IRC/373 TEL

DIPLOMA IN MANAGEMENT SCIENCE

HETC offers two years course in Management Science. The course covers: Office Organisation, Marketing Mangement, Management Principles, Materials Management, Business Statistics, Factory Management, Work Study, Industrial Psychology, Personnel Management, Financial Management and Cost Accountancy.

Our Syllabus has been specially cast by experts to suit the present day conditions in marketing and Management.

Minimum qualification for admission is a Degree of any University. Condidates sponsored by Industries and Business concerns will be given perference.

For detailed prospectus and application form apply with Rs. 5/- M.O/P.O. to :

DIRECTOR,
HINDUSTAN ENGINEERING TRAINING CENTRE,
40, NORTH PARADE ROAD, P.B. No. 1306.
ST. THOMAS MOUNT, MADRAS-600016.
Phone : 431389





G.S. spare parts. They never let you down, thousands of trucks travel across India, Africa and Europe with G.S. auto spare parts. Because G.S. parts mean just one thing... reliability.

What makes G.S. spare parts so special?

Quality. Every spare part that leaves the G.S. factory has to undergo gruelling test. So when you fit a G.S. spare part you know, you are in safe hands.



GURMUKH SINGH & SONS Ludhiana-141003.